




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 6 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఎన్.టి.ఆర్ జిల్లా సోమవారం 19 జనవరి 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 6 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NTR DIST, MON 19 JANUARY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur


# ఏపీ రాజధాని అమరావతే

- ఆయన బెంగళూరులో ఉంటే అదే రాజధాని అవుతుందా?: సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ 30వ వర్ధంతి సభలో నివాళులర్పించిన సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ సంక్షేమ బాటలోనే కూటమి ప్రభుత్వం పయనిస్తోందని వెల్లడి
- గత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు, 'క్రెడిట్ చోరీ' ఆరోపణల ఖండన
- 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం
- రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఉపేక్షించబోమని హెచ్చరిక




పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అవుతుందా? మరి ఆయన (జగన్) ఎక్కువగా బెంగళూరులో ఉండేవారు, అటువంటప్పుడు దాన్నే రాజధానిగా ప్రకటించాల్సింది అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజధాని విషయంలో గత పాలకులు సృష్టించిన గందరగోళానికి ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

**ఏపీ రాజధాని అమరావతే**

రాజధానిపై ఐదేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ఐదేళ్లుగా మన రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో బతికాం. మూడు రాజధానులంటూ గందరగోళం సృష్టించారు. కానీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మూడు రాజధానుల నినాదం ఎక్కడైతే బలంగా వినిపించారో, అక్కడి ప్రజలు కూడా ఎన్డీయే అభ్యర్థులనే గెలిపించారు. ఇకపై ఎలాంటి అనుమానాలకు తావులేదు. ఎవరైనా ఏపీ రాజధాని ఏది అని అడిగితే, మనమంతా

వివరాలు 2లో..



## భారత్‌లో ఏఐ సేవలకు అమెరికన్లు ఎందుకు చెల్లిస్తున్నారు?

పెన్ పవర్ డెస్క్: భారత్ వంటి ఇతర దేశాల్లో కృత్రిమ మేధ సేవల కోసం అమెరికన్ వనరులను ఉపయోగిం చడాన్ని ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో విమర్శించారు. చాట్‌జీపీటీ వంటి ప్లాట్‌ఫామ్‌లు అమెరికా భూభాగంపై ఇక్కడి విద్యుత్తును ఉపయోగించి పనిచేస్తున్నాయని.. కానీ, భారత్ వంటి దేశాల్లో పెద్ద సంఖ్యలో వినియోగదారులకు సేవలందిస్తున్నాయని పేర్కొన్నారు. ఓ అమెరికన్ ఛానల్‌లో

వివరాలు 2లో..



## నేతలారా.. ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి

- అమ్ముడుపోయిన 'కోటరీల' మధ్య 'బందీలుగా' ఉన్న నాయకులారా ఆలోచించుకోండి: విజయసాయిరెడ్డి
- ప్రజా నాయకులకు విజయసాయిరెడ్డి సంచలన హెచ్చరిక
- వెనెజువెలా అధ్యక్షుడి ఉదంతాన్ని గుర్తు చేసిన వైనం
- అమ్ముడుపోయిన కోటరీల వల్ల ప్రమాదమని వ్యాఖ్య
- కోటరీల మధ్య నేతలు బందీలుగా ఉన్నారంటూ ఘాటు విమర్శ

పెన్ పవర్ డెస్క్:రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు ప్రజా నాయకులు తమ చుట్టూ ఉన్న కోటరీల మధ్య బందీలుగా ఉన్నారని, భవిష్యత్తులో వారికి ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు.వెనెజువెలాలో భారీ ప్రజాదరణ ఉన్న అధ్యక్షుడిని, ఆయన భార్యను అమెరికా సులువుగా ఎత్తుకుపోయిందని గుర్తు చేశారు. అధ్యక్షుడి చుట్టూ ఉన్న ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఇంటెలిజెన్స్ చీఫ్‌లు అమ్ముడుపోవడమే దీనికి కారణమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. భారీ సైన్యం, యుద్ధ విమానాలు ఉన్నా ఎలాంటి ప్రతిఘటన లేకుండా ఇది జరిగిందంటే దానికి కారణం "వారంతా అమ్ముడు పోవటమే కదా" అని ట్వీట్ చేశారు.

వివరాలు 2లో..



## బాంబు బెదిరింపు... ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

- ఇండిగో విమానానికి బాంబు బెదిరింపుతో కలకలం
- ఢిల్లీ నుంచి బాగ్డోగ్రా వెళుతుండగా లక్నోకు మళ్లింపు
- విమానం టాయిలెట్‌లో టిష్యూ పేపర్‌పై బెదిరింపు నోట్
- ప్రయాణికులందరూ సురక్షితంగా ఉన్నారని వెల్లడి
- బాంబ్ స్క్వాడ్‌తో విమానంలో విస్తృత తనిఖీలు

వివరాలు 2లో..

## ట్రంప్ మమ్మల్ని ఫూల్స్ ని చేశాడు
## ఇరాన్ నిరసనకారుల తీవ్ర ఆగ్రహం

- ఇరాన్ లో నిరసనకారులకు ట్రంప్ మద్దతు
- దాంతో మరింత రెచ్చిపోయి ఆందోళనలు చేసిన నిరసనకారులు
- ప్రభుత్వ అణచివేతలో 15,000 మంది మరణించారని ఆరోపణలు
- ట్రంప్ మాట మార్చి వెనక్కి తగ్గడంతో ప్రజల ఆగ్రహం
- తమను బలిపశువులను చేశారంటూ ట్రంప్‌పై ఇరానియన్ల విమర్శలు
- ఆర్థిక సమస్యలతో మొదలై రాజకీయ రూపుదాల్చిన ఆందోళనలు

పెన్ పవర్ డెస్క్:ఇరాన్‌లో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనల విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమను నమ్మించి మోసం చేశాడని, ద్రోహానికి పాల్పడ్డాడని అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన హామీలను నమ్మి తాము రోడ్లపైకి వస్తే, ఆయన తమను ఫూల్స్ ని చేశాడని, మాట మార్చి తమను

వివరాలు 2లో..



### వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ప్రవహిస్తే,
## ఇప్పుడు పొలాలకు నీళ్లు పారుతున్నాయి

- వైసీపీ నేతలపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి ఫైర్
- వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులుముతున్నారంటూ ఆగ్రహం
- పల్నాడు ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- కుట్రల వల్లే వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని విమర్శలు



పెన్ పవర్ డెస్క్:గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పల్నాడులో రక్తం ఏరులై పారితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనలో పంట భూములకు సాగునీరు పారుతోందని పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడులో ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ఆయన ఆదివారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి

వివరాలు 2లో..




## ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు...
## చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు

- ఆర్టీఐ కమిషన్‌కు నూతన నియామకాలు.. ఐదుగురు కమిషనర్ల ఎంపిక
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్
- ముఖ్యమంత్రి నేతృత్వంలోని కమిటీ సిఫార్సులకు గవర్నర్ ఆమోదం
- నూతన కమిషనర్లు మూడేళ్ల లేదా 65 ఏళ్ల వయసు వరకు పదవిలో కొనసాగింపు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్‌టీఐ) కమిషన్‌కు ప్రభుత్వం కొత్త సారథు లను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా (సీఐసీ)

వివరాలు 2లో..

## ఆరుగురు మావోయిస్టులు మృతి
### కొనసాగుతున్న ఎదురు కాల్పులు..

పెన్ పవర్ డెస్క్: ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, పోలీసు బలగాలకు మధ్య ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. కాల్పుల్లో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం. నేషనల్ పార్క్ అడవుల్లో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు, పశ్చిమ సబ్ జోనల్

వివరాలు 2లో..



### సినీ, రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర..
## పేదల ఆకలి తెలిసిన నాయకుడు



- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద నివాళులర్పించిన నందమూరి కుటుంబం
- సినీ, రాజకీయాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారన్న బాలకృష్ణ
- బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని గుర్తుచేసుకున్న బాలయ్య
- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే టీడీపీ ముందుకు సాగుతోందని వెల్లడి

వివరాలు 2లో..




## ప్రైవేట్ స్కూల్ ఫీజులు ఎలా పడితే అలా పెంచితే కుదరదు..
## త్వరలో కొత్త చట్టం

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో ప్రైవేట్ స్కూల్ ఫీజుల పెంపుపై కళ్లెం వేసేందుకు సిద్ధమైంది ప్రభుత్వం. ఎలా పడితే అలా పెంచి విద్యార్థుల ను, తల్లిదండ్రు లను ఇబ్బందులకు గురిచేయకుండా కట్టడి చేయనుంది. అందులో భాగంగా కొత్త చట్టం తీసుకొచ్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. ఫీజులు ఏటేటా పెంచకుండా రెండేళ్లకు ఒకసారి 8 శాతం లోపు పెంచుకునేలా చట్టం తీసుకురా నుంది.ఫీజుల పెంపు కోసం రాష్ట్ర ఫీ రెగ్యులేటరీ కమిటీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. 8 శాతం లిమిట్ కు లోబడి పెంచేందుకు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# బ్రేకులు ఫెయిల్

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారు. కానీ ఆయన శ్రమను ప్రజలు గుర్తిస్తున్నారు కానీ ఎమ్మెల్యేలు మాత్రం గుర్తించడం లేదు.ఎక్కువ మంది శాసనసభ్యులు తరచూ వివాదాల్లో చిక్కుకుంటున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటూ హెచ్చరికలు చేస్తున్నప్పటికీ వారి వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు నిజంగా దోపిడీకి దిగుతున్నారన్న విమర్శలు సొంత పార్టీ కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి. గతంలో ప్రధాన మీడియా ద్వారా వచ్చే విమర్శలు.. ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా వస్తున్నాయి.

**మందలించారంటూ...**

ఇటీవల మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి అందిన నివేదిక మేరకు దాదాపు 48 మంది ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేదని, ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ పాల్గొనడం లేదని స్పష్టం చేసింది. అయితే వారిని చంద్రబాబు హెచ్చరించినట్లుగా వార్తలు వచ్చినప్పటికీ ఎమ్మెల్యే పనితీరు మాత్రం గాడిన పడలేదన్నది వాస్తవం. ఎందుకంటే ప్రతి పనికీ పర్సంటేజీలు. ప్రతి కార్యక్రమంలో అవినీతి. సొంత పార్టీ నేతలను కూడా వారు వదలకుండా దోపిడీకి తెరతీస్తున్నారన్న విమర్శలున్నాయి. చంద్రబాబు చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్ల, లోకేశ్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఎమ్మెల్యేలు కొందరు నిర్భీతిగా తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ప్రచారం పార్టీలోనే జరుగుతుంది.

**అనేక మంది ఎమ్మెల్యేలపై...**

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య తలెత్తిన వివాదంలోనూ ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కొలికపూడి శ్రీనివాసరావు ఎంపీపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. అయినా సరే ఆయనను పిలిచి మందలించిన సందర్భం లేదు. అలాగే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్ ప్రసాద్ విషయంలో కానీ, ఉత్తరాంధ్ర జిల్లాలోని కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై అక్కడి కార్యకర్తలే నేరుగా ఆరోపణలు చేస్తున్నారు. అయినా పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదు. ఇప్పటికే ఎమ్మెల్యేల పనితీరుతో పార్టీ బాగా డ్యామేజీ అయింది. ఇక రానున్న కాలంలో ఇలాంటి మెతక వైఖరిని అవలంబిస్తే మాత్రం ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో టీడీపీ కి నష్టం తప్పదన్న సంకేతాలు ఆ పార్టీ కార్యకర్తల నుంచే వినిపిస్తున్నాయి.

## నేతలారా.. ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి

- మొదటి పేజీ తరువాయి

ఈ ఉదంతాన్ని ఉదాహరణగా చూపుతూ, "అమ్ముడు పోయిన కోటరీల మధ్య బందీలుగా ఉన్న ఓ ప్రజా నాయకులారా ఆలోచించుకోండి. భవిష్యత్తులో ఇక్కడ మీకూ ఏం జరగబోతోందో ఇప్పటికైనా గుర్తించండి!" అని ఆయన తన పోస్టులో ఘాటుగా హెచ్చరించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో విజయసాయిరెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.విజయసాయిరెడ్డి గతంలో పార్టీకి రాజీనామా చేసే సమయంలో, జగన్ పై విమర్శలు చేయడం తెలిసిందే. జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఆయనను తప్పుదారి పట్టిస్తోందని ఆరోపించారు. ఈ క్రమంలో, వెనెజువెలా ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, విజయసాయిరెడ్డి "కోటరీ" అంటూ ట్వీట్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు...

- మొదటి పేజీ తరువాయి

ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి. శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న (అనంతపురం), ఒంటేరు రవిబాబు (కడప), పరవాడ సింహాచలం నాయుడు (విశాఖపట్నం) ఉన్నారు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు (ఏది ముందైతే అది) పదవిలో కొనసాగుతారు.ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్‌లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# ఏపీ రాజధాని అమరావతే

- మొదటి పేజీ తరువాయి

గర్వంగా, కాలర్ ఎగరేసి 'అమరావతి' అని చెప్పుకుందాం. ఇది మనందరి రాజధాని, ప్రజా రాజధాని, దేవతల రాజధాని" అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

**యుగపురుషుడికి నివాళి**

ఎన్టీఆర్ తెలుగు జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఏకైక నాయకుడని చంద్రబాబు కొనియాడారు. "ఎన్టీఆర్ మనకు భౌతికంగా దూరమై 30 ఏళ్లు గడిచినా, ఆయన స్ఫూర్తి మనతోనే ఉంది. ఒకప్పుడు మదరాసీలుగా పిలవబడిన తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆయన ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తుకు తీసుకెళ్లారు. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన యుగపురుషుడు ఆయన. విద్యావంతులను, మేధావులను రాజకీయాల్లోకి ఆహ్వానించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు" అని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

**ఎన్టీఆర్ బాటలోనే సంక్షేమం**

ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ పథకాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తి అని చంద్రబాబు తెలిపారు. "ఆనాడు ఆయన రూ.2కే కిలో బియ్యం ఇచ్చి దేశంలో ఆహార భద్రతకు నాంది పలికారు. నేడు మేము అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ఆయన రూ.35తో ప్రారంభించిన పింఛనును ఇప్పుడు రూ.4 వేలకు పెంచి గౌరవంగా అందిస్తున్నాం. ఆయన చూపిన బాటలోనే పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించాం, ఉగాది నాటికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం" అని వివరించారు.

**భూ హక్కులకు తిరుగులేని భరోసా**

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. నాడు ఎన్టీఆర్ భూ రికార్డుల్లో పారదర్శకత కోసం మునసబు, కరణం వ్యవస్థను రద్దు చేస్తే, గత పాలకులు కొత్త అధికారులను సృష్టించి ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశారు. వారి కుట్రలను భగ్నం చేశాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నాం. రీ-సర్వేను పక్కాగా పూర్తిచేసి, బ్లాక్ చైన్, క్యూఆర్ కోడ్ టెక్నాలజీతో భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం**

రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. నిన్ననే కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. ఇదీ తెలుగువారి సత్తా. కానీ కొందరు దీన్ని కూడా 'క్రెడిట్ చోరీ' అని విమర్శిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం కోసం మేము 2,500 ఎకరాలు సేకరిస్తే, గత ప్రభుత్వం ఐదేళ్లు దాన్ని పక్కన పడేసింది. అమరావతిని స్మశానం అన్నారు. వారి క్రెడిట్ అంతా ఇసుక, మద్యం, మైనింగ్, డ్రగ్స్, గంజాయి మాత్రమే" అని ఆయన విమర్శించారు.

**జలయజ్ఞానికి పునరంకితం**

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "ఎన్టీఆర్ హయాంలో తెలుగుగంగ, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు పునాది పడింది. మేము అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని జలకళతో నింపుతాం. ఈ ఏడాదిలోనే వెలుగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను పూర్తి చేసి చూపిస్తాం. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. శ్రీకాకుళంలోని వంశధార నుంచి నెల్లూరులోని పెన్నా వరకు నదులను అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం" అని ప్రకటించారు.

**శాంతిభద్రతలపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు హెచ్చరించారు. "రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను టీడీపీ అంతం చేసింది. ఇప్పుడు కొంతమంది పొలిటికల్ రౌడీలు తయారయ్యారు.

ముఖ్యంగా పల్నాడులో గిల్లికజ్జాలు పెట్టుకుని రెచ్చగొడుతున్నారు. ఇలాంటివి మా దగ్గర నడవవు. నా దగ్గర తోక తిప్పలేరు. రాజకీయ ముసుగులో అరాచకాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం. పల్నాడును ప్రక్షాళన చేసి శాంతియుత ప్రాంతంగా మారుస్తాం" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

**కార్యకర్తలే బలం.. కేంద్రంతో సమన్వయం**

కోటి మంది కార్యకర్తలున్న టీడీపీకి దేశంలో ఏ పార్టీకి లేనంత బలముందని చంద్రబాబు అన్నారు. "కష్టకాలంలో జై టీడీపీ, జై సీబీఎన్ అని నినదించిన కార్యకర్తలకు నా జీవితాంతం రుణపడి ఉంటాను. వారిని గౌరవంగా చూసుకునే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు. జాతీయ రాజకీయాల్లో టీడీపీ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిందని, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, తాము కూడా కేంద్రానికి అదే స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. "దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలి, తెలుగుజాతి అన్నింటా ముందుండాలన్నదే నా ఆకాంక్ష" అని తన ప్రసంగాన్ని ముగించారు.

## బాంబు బెదిరింపు... ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

ఇండిగో విమానంలో బాంబు ఉందంటూ వచ్చిన బెదిరింపుతో తీవ్ర కలకలం రేగింది. ఢిల్లీ నుంచి బెంగాల్ లోని బాగ్డోగ్రా వెళుతున్న విమానాన్ని అత్యవసరంగా లక్నోకు మళ్లించారు. ఈ ఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఆ సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బందితో సహా మొత్తం 238 మంది ఉన్నారు.

వివరాల్లోకి వెళితే, ఇండిగో విమానం 6జు-6650 ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బాగ్డోగ్రాకు బయలుదేరింది. విమానం గాల్లో ఉండగా, టాయిలెట్‌లోని ఒక టిష్యూ పేపర్‌పై బాంబు ఉన్నట్లు చేతితో రాసిన బెదిరింపు నోట్‌ను సిబ్బంది గుర్తించారు. వెంటనే పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ూుజ)ని ఉదయం 8:46 గంటలకు అప్రమత్తం చేశారు. అధికారుల సూచన మేరకు విమానాన్ని సమీపంలోని లక్నో విమానాశ్రయానికి మళ్లించారు. ఉదయం 9:17 గంటలకు విమానం లక్నోలో సురక్షితంగా ల్యాండ్ అయింది. అనంతరం విమానాన్ని వెంటనే ఐసోలేషన్ బేకు తరలించి ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు. సమాచారం అందుకున్న బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, సీఐఎస్ఎఫ్ బృందాలు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నాయి. ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు.

ఈ ఘటనపై ఇండిగో ఎయిర్‌లైన్స్ స్పందించింది. ప్రయాణికుల భద్రతకు తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరిస్తున్నామని తెలిపింది. ప్రయాణికులకు తాత్కాలికంగా అసౌకర్యం కలగకుండా ఆహారం, ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని సంస్థ ప్రతినిధి వివరించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## సినీ, రాజకీయాల్లో ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర.. పేదల ఆకలి తెలిసిన నాయకుడు

దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్ కుమారుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఏపీ సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, సుహాసిని తదితరులు పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తనదైన చెరగని ముద్ర వేశారని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బాలకృష్ణ, ఎన్టీఆర్ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు. "మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరం. ఆ లక్షణాలు ఎన్టీఆర్‌లో పుష్కలంగా ఉన్నాయి. సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఆయన బతికే ఉంటారు. సినిమాల్లో ఎవరూ చేయలేని పాత్రలు చేసి, నటనలో పరకాయ ప్రవేశంతో ఎన్నో ప్రయోగాలు చేశారు" అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయాల్లో సంచలనం సృష్టించారని, రాజకీయాలను కొందరికే పరిమితం కాకుండా అందరికీ చేరువ చేశారని తెలిపారు.

పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు కాబట్టే బడుగు, బలహీనవర్గాలకు అండగా నిలిచారని బాలకృష్ణ అన్నారు. అప్పట్లో ఆయన తీసుకొచ్చిన పథకాలే ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయని చెప్పారు. తెలుగు గంగ, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులతో ప్రజలకు మేలు చేశారని, ఆయన స్ఫూర్తితోనే టీడీపీ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ.. తెలుగువారి గుండెచప్పుడు, కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని, తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పారని అన్నారు.

## భారత్‌లో ఏఐ సేవలకు అమెరికన్లు ఎందుకు చెల్లిస్తున్నారు?

- మొదటి పేజీ తరువాయి

వైట్ హౌస్ మాజీ ప్రధాన వ్యూహకర్త స్టీవ్ బానన్‌తో జరిగిన ఇంటర్వ్యూలో నవారో ఈమేరకు వ్యాఖ్యలు చేశారు."భారత్‌లో ఏఐ సేవల కోసం అమెరికన్లు ఎందుకు డబ్బులు చెల్లిస్తున్నారు? చాట్‌జీపీటీ అమెరికా గడ్డపై పనిచేస్తోంది. ఇక్కడి విద్యుత్తును ఉపయోగిస్తోంది. కానీ, భారత్, చైనా ఇలా ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో పెద్దఎత్తున వినియోగదారులకు సేవలు అందిస్తోంది" అని నవారో వ్యాఖ్యానించారు. అదే విధంగా అమెరికాలో వ్యవసాయ భూముల కొనుగోళ్లపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ సంస్థలు స్థానిక వ్యవసాయ భూములను వాస్తవ ధర కంటే పది రెట్లు ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇటువంటి ధోరణులు అమెరికాలో ఆహార ధరల పెంపునకు కారణం కావొచ్చన్నారు.

అమెరికా (ఖూూ)తో వాణిజ్యం, రష్యాతో కొనసాగిస్తున్న విధానాలపై భారత్‌ను లక్ష్యంగా చేసుకుని నవారో గతంలోనూ పలు సందర్భాల్లో విమర్శలు గుప్పించారు. భారత్ అత్యధిక సుంకాలు విధించడం వల్ల అమెరికా ఉద్యోగాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. లాభం కోసమే ఆ దేశం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందని, ఉక్రెయిన్‌తో మాస్కో చేస్తున్న యుద్ధాన్ని పోషిస్తోందని నోరు పారేసుకున్నారు. భారత్ ఈ వ్యాఖ్యలను కొట్టిపారేసింది. రష్యా (=బం౦ఖు) నుంచి తాము చమురు కొనుగోలు చేస్తోంది కేవలం ఇంధన భద్రత కోసమేనని పేర్కొంది.

## వైసీపీ హయాంలో పల్నాడులో రక్తం ప్రవహిస్తే, ఇప్పుడు పొలాలకు నీళ్లు పారుతున్నాయి

- మొదటి పేజీ తరువాయి

ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన చిన్న ఘర్షణకు రాజకీయ రంగు పులిమి, టీడీపీపై బురద చల్లేందుకు వైసీపీ కుట్రలు పన్నుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో ఫ్యాక్షన్, అక్రమ మైనింగ్, దౌర్జన్యాలతో పల్నాడు ప్రాంతం వల్లకాడుగా మారిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గురజాల నియోజకవర్గంలోని మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన 300 మంది భయంతో ఊరు విడిచి పారిపోయారని గుర్తుచేశారు. ఒక్క పిన్నెల్లి గ్రామంలోనే జగన్ ఐదేళ్ల పాలనలో 12 మందిని హత్య చేశారని, వారిలో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ కోసం తవ్విన గుంతల్లో పడి ఏడెనిమిది మంది చనిపోయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. బాధితులను పరామర్శించడానికి ప్రతిపక్ష నేతగా చంద్రబాబు పల్నాడుకు వస్తే, ఆయనను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గతంలో ఊరు విడిచి వెళ్లిన వారంతా ధైర్యంగా తిరిగి గ్రామాలకు వస్తున్నారని గొట్టిపాటి తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టాక పల్నాడు రైతులకు సాగునీటి కష్టాలు తీర్చామని, పొలాలకు నీటిని అందిస్తున్నామని వివరించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలన్నదే చంద్రబాబు ఆశయమని అన్నారు.

వైసీపీ కుట్రపూరిత, విధ్వంసకర రాజకీయాల వల్లే ప్రజలు ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, అయినా వారికి బుద్ధి రాలేదని ఎద్దేవా చేశారు. అక్రమ సంపాదనతో పుట్టిన పార్టీ వైసీపీ అని, తెలుగోడి

ఆత్మగౌరవం కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించిందని ఆరోపించారు. గ్రామాల్లో జరిగే హత్యలకు రాజకీయ రంగు పులిమి, ఎవరు చనిపోతారా అని ఎదురుచూస్తూ లబ్ధి పొందాలని వైసీపీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొందని, దీనికి ఎవరు భంగం కలిగించినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై ఉక్కుపాదం మోపుతామని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ లేని పల్నాడును నిర్మించి, ప్రతి రైతు కుటుంబంలో ఒక ఉద్యోగం కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి పునరుద్ఘాటించారు.

## ప్రైవేట్ స్కూల్ ఫీజులు ఎలా పడితే అలా పెంచితే కుదరదు..

- మొదటి పేజీ తరువాయి

మాత్రమే అనుమతి ఉంటుంది. ఒక స్కూలుకు ఫీజు నిర్ణయించే ముందు ముఖ్యమైన డాక్యుమెంట్లు, స్కూల్ కు వస్తున్న రెవెన్యూ, ఆదాయం, ఖర్చుల వివరాలను పరిశీలించి కమిటీ అనుమతించనుంది. ప్రైవేట్, కార్పోరేట్ స్కూల్స్ ఫీజుల పెంపు నియంత్రణకు సంబంధించిన ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి చేరింది. వచ్చే కేబినెట్ మీటింగ్ లో దీనిపై చర్చించనున్నారు. రాష్ట్రంలో ఉన్న11 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఎక్కువ భాగం ఉన్న బడ్జెట్ స్కూల్స్ ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నాయి. ఏడాదికి 5 శాతం చుకునేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. రెండు సంవత్సరాలకు ఒకసారి ఎనిమిది శాతం ఫీజు పెంపుదల అనేది ఆమోదయోగ్యం కాదని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ చెబుతోంది. పెరుగుతున్న ధరలు, ఖర్చులు, టీచర్లు, సిబ్బంది జీతాల పెంపుదల.. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఏడాదికి ఒకసారి 5 శాతం ఫీజులు పెంచుకునేలా అనుమతివ్వాలని కోరుతున్నాయి. తెలంగాణ విద్యా కమిషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో, ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీలకు ఫీజులను నిర్ణయించే తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ తరహాలో, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి 10 నుండి 15 శాతం ఫీజు పెంపును సిఫార్సు చేసింది.ఫీజు పెంపు కోసం, రాష్ట్ర స్థాయిలో సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్స్ ఫీజు రెగ్యులేటరీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కమిషన్ సిఫార్సు చేసింది. ఈ కమిటీలో సీనియర్ విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, పాఠశాల నిర్వహణ సభ్యులుగా ఉండాలని సూచించింది.

కలెక్టర్ నేతృత్వంలో జిల్లా వారీగా ఫీజు నియంత్రణ కమిటీని కూడా కమిషన్ సిఫార్సు చేసింది. కన్జ్యూమర్ ఇండెక్స్ ను పరిగణనలోకి తీసుకుని ఫీజు పెంపు ప్రతిపాదించడమే కాకుండా, కమిషన్ మూడు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని సూచించింది.

## ట్రంప్ మమ్మల్ని ఫూల్స్ ని చేశాడు

- మొదటి పేజీ తరువాయి

నట్టేట ముంచాడని ఆవేదన చెందుతున్నారు.ఇరాన్‌లో ఆర్థిక సమస్యలపై మొదలైన ఆందోళనలు ప్రభుత్వ మార్పు డిమాండ్‌తో ఉద్ధృతంగా మారినప్పుడు, ట్రంప్ సోషల్ మీడియా వేదికగా నిరసనకారులకు మద్దతు ప్రకటించారు. "త్వరలోనే సహాయం అందుతుంది" అని, శాంతియుత నిరసనకారులపై హింసకు పాల్పడితే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. దీంతో అమెరికా సైనిక చర్య తీసుకుంటుందనే ఆశతో చాలామంది నిరసనల్లో పాల్గొన్నారు.అయితే, ఇరాన్ ప్రభుత్వం ఈ నిరసనలను ఉక్కుపాదంతో అణచివేసింది. స్నైపర్ ఫైరింగ్, మెషీన్ గన్లతో జరిపిన దాడుల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని (దాదాపు 15,000 మంది మరణించారని అంచనా) నివేదికలు వచ్చాయి. అయితే, ట్రంప్ తన వైఖరిని మార్చుకుని, ఇరాన్ ప్రభుత్వం హత్యలు ఆపేస్తామని హామీ ఇచ్చిందని, సైనిక చర్య ఉండదని ప్రకటించారు. ఈ పరిణామంతో నిరసనకారులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.ట్రంప్ చర్యలపై ౨×వీజు పత్రికతో పలువురు ఇరానియన్లు తమ ఆవేదనను పంచుకున్నారు. "ఈ 15,000 మరణాలకు ట్రంపే బాధ్యుడు. ఆయన పోస్టులు చూసే చాలామంది రోడ్లపైకి వచ్చారు" అని టెహ్రాన్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త అన్నారు. "ట్రంప్ మమ్మల్ని యుద్ధంలో బలిపశువులుగా వాడుకున్నారు. మా కాళ్ల కింద నుంచి నేల లాగేశారు" అని మరికొందరు ఆరోపించారు.

వాస్తవానికి, దేశంలో కరెన్సీ విలువ పడిపోవడం, ధరల పెరుగుదల వంటి ఆర్థిక సమస్యలతో ఈ నిరసనలు మొదలయ్యాయి. అయితే, ఇవి క్రమంగా ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలుగా మారాయి. ఇరాన్ అధికారులు మాత్రం ఈ నిరసనలను అమెరికా కుట్రగా అభివర్ణిస్తున్నారు. ట్రంప్ తీరుతో ఇరాన్ ప్రజల్లో ఆయనపై తీవ్ర అపనమ్మకం నెలకొంది.

## ఆరుగురు మావోయిస్టులు మృతి

- మొదటి పేజీ తరువాయి

బ్యూరో ఇన్‌ఛార్జి సున్నం చంద్రయ్య ఎలియాస్ పాపారావు.. నేషనల్ పార్క్ ఏరియా కమిటీ చీఫ్ దిలీప్ బెడ్జా ఉన్నారని నిఘావర్గాలకు సమాచారం అందడంతో బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నేషనల్ పార్క్ ఏరియా కమిటీ చీఫ్ దిలీప్ బెడ్జా సహా నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు బీజాపూర్ ఎస్పీ జితేంద్రకుమార్ తెలిపారు. ఓ మహిళా మావోయిస్టు సహా నలుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో దిలీప్ బెడ్జా ఉన్నట్లు గుర్తించారు. అదే ప్రాంతంలో ఇవాళ జరిగిన ఎదురుకాల్పుల్లో మరో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి ఏకే 47, 303 రైఫిల్, ఇన్సాస్, రైఫిల్‌తో పాటు భారీగా పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## భౌతిక గాయానికి నివాళులర్పించినమాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

పెన్ పవర్ బ్యూరో శంకరంపేట్ (ఎ)
శంకరంపేట్ (ఎ) మండల పరిధిలోని టెంకటి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోణం సాయిలు కన్న తల్లి వెంకమ్మ మరణించిన విషయం తెలుసుకొని హుటాహుటిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కీర్తిశేషులు వెంకమ్మ పార్థివ దేహానికి పులమతో నివాళులు అర్పించినారు.అమ్మమ్మ వెంకమ్మ మరణించిన విషయం తెలుసుకొని నాగల్ గిద్ధ మండల పరిధిలోని శేరి దామర్ గిద్ధ కు చెందిన తులేర్ శ్రీనివాస్, సురేఖ, శ్రీకాంత్ హుటాహుటిన వెళ్లి కీర్తిశేషులు వెంకమ్మ పార్థివ దేహాని చూసి కంటతడి పెట్టి పులమతో నివాళులు అర్పించినారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిలు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి తో పాటు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,సర్పంచ్ కోణం అంజయ్య,ఉప సర్పంచ్ శ్రీశైలం, వార్డ్ మెంబర్ మాణిక్యం తదితరులు ఉన్నారు

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా



# తాంద్రకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 18
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు జన్మదినాన్ని పురస్కరించుకొని బాపట్ల జిల్లా నుండే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి శుభా కాంక్షలు వెల్లువెత్తటం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనం అని బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురంలోని మాజీ సైనికుల అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో జరిగిన సభలో పలువురు వక్తలు పేర్కొన్నారు.

బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు జన్మ దిన వేడుకలు అంగరంగ వైభోగంగా జరపబడ్డాయి. ముందుగా మాజీ సైనికుల బృందం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర ను పూలవర్షంతో సాదర స్వాగతం పలికారు. ఆనంతరం పుట్టా ఆదిశేషా రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ప్రజా నాయకుడు తాంద్ర సాంబశివరావు ను ఘనంగా సన్మానించి ఘనమైన సత్కార కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధిగా నే కాకుండా బాపట్ల నియోజకవర్గస్థాయి అసోసియేషన్ అధ్యక్షునిగా మొదలైనా తాంద్ర సాంబశివరావు ప్రస్థానం, జిల్లా అసోసియేషన్ అధ్యక్షునిగా తదనంతరం రాష్ట్ర అధ్యక్షునిగా ఎదిగిన విధానం ఆయన నీతి నిజాయితీ లకు, పోరాట పటిమకు మరియు పటిష్టమైన నాయకత్వ లక్షణాలకు నిదర్శనం అని కొనియాడారు.

సభలో పాల్గొన్న బాపట్ల ప్రముఖులు, పారిశ్రామిక వేత్త ముప్పిరి రాజశేఖర్ బాబు మరియు రాష్ట్ర కమిటీ గౌరవ



సలహాదారులు సుంకర శేషగిరి రావు లు మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధిగా బాపట్ల ప్రాంతం తో పాటు మాజీ సైనికుల రాష్ట్ర అధ్యక్షునిగా రాష్ట్ర వ్యాప్తంగా తాంద్ర సాంబశివరావు చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం కేకును కట్ చేసి శుభా కాంక్షలు తెలియ జేశారు.అంతిమంగా రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, ఇంతటి ప్రేమాభిమానాలు పొందటం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను అని తెలియ జేశారు. మాజీ సైనికుల సంక్షేమం కోసం మరియు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను అని తెలియ జేశారు. రాష్ట్ర అధ్యక్షునిగా మరియు ప్రజా ప్రతినిధిగా తనకు సహకరిస్తున్న ప్రతి అధికారికి, మాజీ సైనికుల కు, రాజకీయ నాయకులకు మరియు ప్రజలకు ముఖ్యంగా మీడియా మిత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, వ్యాపార వేత్త ముప్పిరి రాజశేఖర్ బాబు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, రాష్ట్ర కమిటీ సలహాదారులు సుంకర శేషగిరి రావు, జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, డి వెంకటేశ్వర్లు, రుక్మదరరావు, షేక్ ఖలీల్, స్వాములు, బసివి రెడ్డి, కోలసానీ వేణు, జ్యోతి స్టూడియో అధినేత కె కృష్ణ ప్రసాద్, అంకిరెడ్డి, ఉదయ్ చందర్, ధర్మారెడ్డి, కే ఆంజనేయులు, నాగేశ్వరరావు, పసుపులేటి ప్రసాద్, అబ్దుల్ రెహ్మాన్, రాయపూడి శ్రీనివాసరావు, పల్లప్రోలు వాసు, రాంప్రసాద్ రెడ్డి, సింగ రెడ్డి, కృష్ణా రెడ్డి, నరసింహారావు, నాగరాజు, ఉమ్మారెడ్డి కృష్ణ, సతీష్, శ్యాం, పరిసా శ్రీనివాసరావు, ఈశ్వర రెడ్డి, చెన్నయ్య మొదలగువారు పాల్గొన్నారు.

## మర్చిపోలేని ప్రజల మనిషి ఎన్టీఆర్...
## -రాచకొండ లక్ష్మయ్య...

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 18.
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి కార్యక్రమం గుంటూరు శ్రీనగర్ 7/7 ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చట్టబత్తిన చిట్టిబాబు 51 డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి మాజీ కార్పొరేటర్ గొల్ల ప్రభాకర్ 51 డివిజన్ ప్రెసిడెంట్ బొంతల సాయి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వాలు వర్తించడం జరిగింది, ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ చరిత్ర మరువని మహనీయులు తెలుగు జాతి ఖ్యాతిని చరిత్ర పుటలలో నిలిపిన మహనీయుడు,తెలుగు వారి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం,కళామతల్లి ముద్దుబిడ్డగా తన నటనతో ఎన్ టి ఆర్ గుర్తింపు పొందడమే కాకుండా పేదల పక్షపాతిగా ప్రజా స్ఫూర్తి ప్రదాతగా మానవీయ కోణంలో అన్న నందమూరి తారక రామారావు చరిత్రలో నిలిచారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమ సంస్కరణలు తీసుకొచ్చి జన హృదయాలను గెలిచి రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిచిన తెలుగుదేశం పార్టీ స్థాపించి 9 నెలల్లో ముఖ్యమంత్రి అవ్వడం జరిగింది, మహనీయులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అందరం స్మరించుకుందాం శ్రద్ధాంజలి గట్టిదాం జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు కార్యక్రమంలో పాల్గొన్నవారు డివిజన్ కార్యదర్శి మాధవరావు పార్టీ సీనియర్ నాయకుడు నాయుడు మధు 53వ డివిజన్ నాయకుడు గొట్టిపాటి బాబు కోటపాటి ప్రభాకర్ రాచకొండ నారాయణ పలువురు పాల్గొన్నారు

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ -ఎమ్మెల్యే ఆనందబాబు





భట్టిప్రోలు (వేమూరు) పెన్ పవర్ జనవరి, 18:
తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దేశ విదేశాలలో సాటి చెప్పిన మహనీయుడు పద్మశ్రీ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్క ఆనందబాబు అన్నారు.ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వేమూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు కూటమి నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆనందబాబు ఎమ్మెల్యే ఆనందబాబు ఉదయాన్నే చుండూరు మండలంలోని యడ్లపల్లి,వేటపాలెం గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అమృతలూరు మండలంలో కూచిపూడిలో,వేమూరు మండలంలో వేమూరు,కొల్లూరు మండలంలో కొల్లూరు, దోనేపూడి గ్రామాలలో మరియు భట్టిప్రోలు మండలంలో వెల్లటూరు,భట్టిప్రోలు గ్రామాలలోని ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భట్టిప్రోలు గ్రామంలో ఎన్టీఆర్ కు నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల కాలంలో రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన మహనీయుడు అన్నారు.పేదలకు మేలు చేయాలని ఉద్దేశంతో పార్టీని స్థాపించిన ఆయన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు కూడు,గూడు,బట్ట కావాలనే ఉద్దేశంతో రెండు రూపాయలకే కిలో బియ్యం,పక్కా గృహ నిర్మాణం మరియు జనతా వస్త్రాలను అందించిన గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టడమే కాక కేంద్రంలో కూడా ఆయన కనుసన్న నలలో ప్రభుత్వాలు ఏర్పడ్డాయని తెలిపారు.అదే బాటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రజారంజిక పాలన సాగిస్తున్నారన్నారు. అందుకు కూటమి నాయకులు చేదోడువాదోడుగా ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్,మైనేని మురళీకృష్ణ,గుత్తికొండ జ్ఞానానంద,మోటూరు పుణ్య శ్రీనివాసరావు, పరుచూరి రమేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా,వి ఆనంద శేషు బాబు,ఎడ్ల జయశీలరావు,వై కరుణ శ్రీనివాసరావు పలువురు పార్టీ నాయకులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నితిన్ నబిన్‌ను బలపరుస్తూ అన్నం ఆమోదం:





పెన్ పవర బ్యూరో బాపట్ల జనవరి 18: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్ష పదవికి నితిన్ నబిన్ బలపరుస్తూ ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ఆదివారం పత్రాలపై సంతకాలు చేశారు.మొదటిగా రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ అభివృద్ధిపై చర్చించారు.అనంతరం అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశానికి భారతీయ జనతా పార్టీ సేవలు ఎంతో అవసరం ఉందని,దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ పేద ప్రజలకు అండగా నిలవడంతో పాటు ఆర్థిక అభివృద్ధి చెందిస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ను ఎంపిక చేసే ప్రక్రియలో తాను కూడా సభ్యుడుగా ఉండడం తనకెంతో గర్వకారణంగా ఉందని, జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నవీన్ ఎంపిక అవుతున్నారని ఆయన నేతృత్వంలో భారత దేశంలో భారతీయ జనతా పార్టీ మరింత అభివృద్ధి చెందడంతో పాటు అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేస్తామన్నారు. బాపట్ల జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని వివరించారు.

# బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

### మచిలీపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు-ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 18:
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్న నందమూరి తారక రామారావు ఆశయాల మేరకు అనునిత్యం నడచుకుంటామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మొదట జగన్నాథపురం లోని
ఎన్టీఆర్ విగ్రహానికి,మచిలీపట్నం బస్ స్టాండ్ వద్ద, జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద, హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహాలకి ఘనంగా నివాళి అర్పించారు. పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు జాతి కోసం, తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. వారి ఆశయాల సాధన కోసం అణు నిత్యం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. బీసీలకు రాజ్యాధికారం, మహిళలకు ఆస్తి హక్కు ఎన్టీఆర్ ఘనత అన్నారు. సంక్షేమ పథకాల ఆద్యుడు ఎన్టీఆర్. సినీ వినీలాకాశంలో ధృవతారాగా ఎదిగారు. ఎన్నో కళాత్మక చిత్రాలతో చరిత్ర సృష్టించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. తెలుగువారి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్తాపించి.. అనతి కాలంలోనే ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చారు. ప్రజలిచ్చిన అధికారాన్ని ప్రజలకు మేలు చేయడం కోసమే నిత్యం తపించారు. అటువంటి నాయకుని అడుగు జాడల్లో జడవడం, వారి ఆశయ సాధన కోసం పని చేయడాన్ని మించిన నివాళి ఏదీ ఉండబోదని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ , గొర్రెపాటి గోపీచంద్ , టౌన్ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి , మండల అధ్యక్షులు కాగిత వెంకటేశ్వర రావు ,టౌన్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఇలియాస్ పాషా, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్ , కార్పొరేటర్లు మరకాని సమతా కీర్తి, దేవరపల్లి అనిత, ఇతర పార్టీ ఇన్చార్జిలు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి.

## .ఎమ్మెల్యే గళ్ళా మాధవి...



బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 18.
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిస్తామని, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళ అన్న నినాదంతో, పేదల ఆకలి తీర్చిన మహానుభావుడు ఎన్టీఆర్ కు భారత రత్న ప్రకటించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ఆదివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ సేవలను, ఆశయాలను స్మరించుకున్నారు.
అనంతరం మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనేందుకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో వందలాది కార్లతో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ర్యాలీగా బయలుదేరి
అన్న నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని గుంటూరు పశ్చిమ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయనకు ఘన నివాళులు అర్పించాం. ఎన్టీఆర్ అంటే ఒక పేరు కాదుడ ఒక ఆశయం, ఒక స్ఫూర్తి, ఒక వ్యక్తిత్వం. ప్రతి తెలుగువాడు గర్వించదగ్గ పేరు ఎన్టీఆర్.
ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రాన్ని ముందుకు నడిపిన విధానం ఎప్పటికీ చిరస్మరణీయం. ఎన్టీఆర్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ప్రదానం చేయాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.
ఎన్టీఆర్ ఆశయాలను, స్ఫూర్తిని ప్రతి తెలుగువాడు



పునికిపుచ్చుకుని ముందుకు సాగాలి. ఈ పార్టీలో ఒక కార్యకర్తగా ఉండడమే గౌరవం. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# టీడీపీ ఆవిర్భావంతో ఉమ్మడి రాష్ట్ర రాజకీయాల్ని ప్రభావితం చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ : ప్రత్తిపాటి

**ప్రజాకర్షక పథకాలతో తెలుగువారి హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించిన ధీరోధాత్తుడు ఎన్టీఆర్ : ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు.**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 18: చిలకలూరిపేట : ఎన్టీఆర్ అంటే కేవలం వ్యక్తి కాదని, ఆయనొక మహాశక్తి అని, టీడీపీ ఆవిర్భావంతో ఆయనకు ముందు, తర్వాత అనేంతలా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్ని ఆ యుగపురుషుడు ప్రభావితం చేశాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. సామాజిక సంస్కరణలతో పాటు, అనేక ప్రజాకర్షక పథకాలతో తెలుగువారి హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించిన గొప్ప ధీరోధాత్తుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే, ఎంపీలు కొనియాడారు.
ఎన్.టీ.ఆర్ వర్ధంతి సందర్భంగా పలుచోట్ల నివాళులు అర్పించి, అన్నదాన శిబిరాలు ప్రారంభించిన ప్రత్తిపాటి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే, ఎంపీ ఘన నివాళులు అర్పించి, అన్నదానాన్ని ప్రారంభించి, స్వయంగా ప్రజలకు ఆహారపదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్నగా తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఎన్టీఆర్ నిజంగా కారణజన్ముడన్నారు. అఖిల భారతావని మెచ్చేలా ఆయన సాగించిన సుపరిపాలన, చేపట్టిన పాలనా సంస్కరణలు నేటికీ ఎందరో రాజకీయనాయకులకు దిక్సూచిగా నిలిచాయ,న్నారు. ఎన్. ఆర్.టీ కూడలిలోని విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ప్రత్తిపాటి స్థానిక కూటమినాయకులతో కలిసి అడ్డరోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, 26, 27, కళామంధీర్ సెంటర్, 32 భవన్నషి నగర, 34,35 వార్డులు సుగాలీకాలనీ, 7వ వార్డు, పసుమర్రు, గోరంట్లవారిపాలెం, నాగభైరువారిపాలెం గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. 7 వ వార్డులో నిర్వహించిన వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాటి 300మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్.ఆర్.టీ కూడలిలోని మోటార్ మెకానిక్స్ వర్కర్లు, చిరు వ్యాపారులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి







మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బును ప్రేమించే రుగ్మతే సమాజ విచ్ఛినానికి కారణం : ప్రత్తిపాటి

**-నాటకాలు, నాటికల ప్రదర్శనతో కళాపరిషత్ లు, కళాకారులు ప్రజల మనసుల్లో మార్పుకోసం శ్రమిస్తున్నారు : ప్రత్తిపాటి**

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 18: చిలకలూరిపేట: డబ్బును, ఇతర సౌఖ్యాలను ప్రేమించే మందులు లేని ఒకరకమైన రుగ్మతే సమాజ విచ్ఛిన్నానికి కారణమని, సమాజహితం కోసం నాటక రంగాలు, కళా పరిషత్ లు, కళాకారులు తమవంతు కృషి చేయడం నిజంగా అభినందనీయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.
ఎన్టీఆర్ కళాపరిషత్, ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక సంస్కృతి విభాగం ఆధ్వర్యంలో అనంతవరంలో ప్రదర్శిస్తున్న నాటికలు తిలకించిన ఆయన, కళాకారులు, నిర్వాహకుల్ని సన్మానించిన అనంతరం కళాభిమానులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సాంకేతిక పరిజ్ఞానం శ్రుతి మించితే మనిషి మనుగడకే ప్రమాదమని, తెలుగు చరిత్ర మూలాలను ఎవరూ మరిచిపోకూడదని ప్రత్తిపాటి హితవుపలికారు. చిన్నపిల్లలు ఎక్కువగా మొబైల్ వినియోగానికి బానిసలైపోతున్నారని, వారికి పుస్తకాలు, తెలుగు నాటకాల్ని పరిచయం చేయడంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. టీవీలు, సినిమా, ముఖ్యంగా ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ వచ్చాక నాటకాలకు ఆదరణ తగ్గిపోవడం చింతించాల్సిన అంశమన్నారు. సమాజ శ్రేయస్సును కాంక్షించే నాటికలు, నాటకాలు, వాటిని ప్రదర్శించే గొప్ప కళాకారాలు ఉన్నంతకాలం ఎప్పటికీ నాటకరంగానికి ముగింపు ఉండదన్నారు. మమ్మల్నీ బ్రతకనివ్వండి.. ఇది అతని సంతకం నాటకాలను తిలకించిన ప్రత్తిపాటి.. మంచి సందేశంతో కూడిన పాత్రల చిత్రీకరణ ఆకట్టుకుందన్నారు. కళాకారులు, నాటకాలను బతికించేందుకు తన వంతు కృషి చేస్తున్న



యడ్లపాడుకు చెందిన ముత్తవరపు సురేశ్ బాబును ప్రత్తిపాటి ఎన్టీఆర్ పురస్కార గ్రహీత అవార్డుతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే, ముత్తవరపు సురేశ్ బాబుకు ఎన్టీఆర్ స్మారక నాణెం బహూకరించి, అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కందిమల్ల సాంబశివరావు, గుదే పాండురంగారావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుచిత్ర, గుదే, సినీ నటులు గోపరాజు రమణ, టీడీపీ నాయకులు గట్టినేని రమేష్, కళాకారులు తదితరులు పాల్గొన్నారు




# సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక - మీకోసం నిర్వహిస్తాం..

## -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 18:
ఈ నెల 19వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక- కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చున్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చున్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

# రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన తెలుగుయువత....



బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 18.
చరిత్ర మరువని యుగపురుషుడు ఎన్టీఆర్. ఎన్టీఆర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ అన్నారు.స్వర్గీయ ఎన్టిఆర్ వర్ధంతి పురస్కరించుకొని మంగళగిరి లోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వచ్చిన పిలుపుమేరకు మరియు గుంటూరు జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు పిలుపుమేరకు రెండు చోట్ల తెలుగుయువత రక్తదానం.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకుని గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావుఆధ్వర్యంలో గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరం కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు,కమిటీ సభ్యులు రక్తదానం చేసారు.అనంతరం మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గుంటూరు పార్లమెంట్ నుండి జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన తెలుగుయువత సభ్యులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదగా ద్రవీకరణ పత్రాలు అందుకొని ఘననివాళి అర్పించారు.ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఎన్టీఆర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కృషి పట్టుదలతో ప్రయత్నిస్తే అసాధ్యాలను సైతం సాధ్యాలుగా చేయగలమని ఎన్టీఆర్ ఎదిగిన తీరును స్ఫూర్తి దాయకంగా తీసుకొని ముందుకు సాగాలని కొనియాడారు. రక్తం దానం చేసి ప్రాణదాతలు గా మారాలని అన్న ఎన్టీఆర్ కు ప్రతియేటా తెలుగుయువత తమ వంతుగా రక్తదానం చేసి నివాళులర్పించటం ఆత్మ సంతృప్తిని ఇస్తుందన్నారు.

# నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 18 : పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే మహోన్నత నినాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం నాడు కోడెల శివరాం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు తనయుడు శివరాం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ సేవలు, ప్రజల పట్ల ఆయనకు ఉన్న అపారమైన అభిమానాన్ని శివరాం గుర్తు చేశారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చి అతి తక్కువ కాలంలోనే ప్రజల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించారని, పేదల సంక్షేమం, తెలుగు వారి గౌరవం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం నిరంతరం పని చేస్తుందని స్పష్టం అయన చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ కి ఘనంగా నివాళులు అర్పించారు

# నరసరావుపేటలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

## -ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి ఎమ్మెల్యే చదలవడా అరవింద్ బాబు



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 18 : ఆంధ్రుల ఆరాధ్య దైవం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట పట్టణంలో ఆదివారం ఘన నివాళి కార్యక్రమాలు నిర్వహించారు.

నరసరావుపేట పట్టణంలో గుంటూరు రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద, పల్నాటి రోడ్డు లోని పాత గవర్నమెంట్ హాస్పటల్ వద్ద, మదర్ తెరిసా హాస్పిటల్ వద్ద, పల్నాడు బస్టాండ్ పాత చెక్పోస్ట్ వద్ద, ఎన్జీవో కాలనీలో, 23, 24 వార్డులో రక్త దాన శిబిరం ప్రారంభించారు, రైల్వే స్టేషన్ రోడ్డులోని అండర్ గ్రౌండ్ బిజీ వద్ద, ప్రకాష్ నగర్ రిజిస్టర్ కార్యాలయం వద్ద, ప్రకాష్ నగర్ 60 అడుగుల రోడ్డు వద్ద, వినుకొండ రోడ్ లోని నవయుగ రెస్టారెంట్ వద్ద, ఆర్టీసీ బస్టాండ్ వద్ద, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, లింగంగుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీఆర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ, సినిమా రంగంలో అపూర్వమైన కీర్తి సంపాదించిన ఎన్టీఆర్ రాజకీయ రంగంలోకి వచ్చి కేవలం తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా నిలబెట్టారని గుర్తుచేశారు. బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మహానాయకుడని అన్నారు.

అన్నపూర్ణ పథకం, మండల వ్యవస్థ, వృద్దులకు ప్రతి నెలా ఫెన్షన్, తిరుమల తిరుపతి లో భక్తులకు నిత్య అన్నదానం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో నడుచుకుంటూ ప్రజల కోసం పనిచేయడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని ఎమ్మెల్యే అన్నారు.

పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జాన్ సైదా మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీని స్థాపించి



రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత తీసుకువచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. సామాన్యుడి గొంతుకగా మారి ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేసిన మహానాయకుడిగా ఆయనను స్మరించుకోవడం ప్రతి తెలుగువాడి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా పలు చోట్ల భారీగా అన్నదానం కార్యక్రమలు నిర్వహించారు. కార్యక్రమంలో నల్లపాటి రామచంద్ర ప్రసాద్, కడియాల వెంకటేశ్వరరావు, కడియాల రమేష్, వేములపల్లి నరసయ్య, షేక్ మీరావలి, నాగసరపు సుబ్బరాయ గుప్తా, మన్నాన్ షరీఫ్, గట్టుపల్లి సత్యనారాయణ, బండారుపల్లి విశ్వేశ్వరరావు, పల్లెల నాగిరెడ్డి, పులుకూరి జగ్గయ్య, వాసిరెడ్డి రవి, గాడిపర్తి సురేష్, కొల్లిపాక చంద్ర శేఖర్, పుచ్చకాయల బసవేశ్వరరావు, అమర్, కూరపాటి శ్రీనివాసరావు, గంగుల పెద్దిరెడ్డి, మహానంద రెడ్డి, మడకా శివ ప్రసాద్, ప్రభుదాస్, పోకా శ్రీనివాసరావు, బత్తుల సెల్వరాజ్, మాబు, సుభాని, తదితరులు పాల్గొన్నారు.




# నరసరావుపేట నుండి చలో ఖమ్మం తరలి వెళ్లిన నరసరావుపేట కామ్రేడ్స్

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 18 : నరసరావుపేట నియోజకవర్గ నుండి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు సందర్భంగా ఆదివారం ఖమ్మం లో జరుగుతున్న శత వార్షికోత్సవాలకి పెద్ద ఎత్తున తరలి వెళ్ళటం జరిగింది. సిపిఐ 100 సంవత్సరాల్లో ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎన్నో బలిదానాలు చేసినటువంటి పార్టీ సిపి ఐ అని జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అన్నారు. రానన్న కాలంలో ఈ స్ఫూర్తితో పేద ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవారం సత్యనారాయణ, రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, పట్టణ కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, సిపిఐ మండల కార్యదర్శిలు రోడ్డ అంజిరెడ్డి, కోయ శ్రీను, జమ్మలమడి కేసన్నపల్లి నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, సిహెచ్ నాగేశ్వరావు, అంజిరెడ్డి హుస్సేన్ జక్రం, యు రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, మతోన్మాద విధానాలను ఐక్యంగా త్రిప్పికొట్టాలి..

పెన్ పవర్, గుంటూరు, జనవరి, 18.

కేంద్రంలో బి.జె.పి నాయకత్వంతో అధికారంలో వున్న ఎన్.డి.ఎ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలకు నిరసనగా ప్రజలంతా ఐక్యంగా త్రిప్పికొట్టాలని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాపిత సమ్మెను జయప్రదం చేయాలని సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.

నేడు పాతగుంటూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అధ్యక్షతన సిపియం జిల్లా విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బి.జె.పి అధికారంలోకి వచ్చాక మతోన్మాద చర్యలను రెచ్చగొడుతుందన్నారు. కార్మిక వర్గం దీర్ఘకాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి కార్పోరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కృషి చేస్తుందన్నారు. 2005లో వామపక్షాల వత్తిడి మేరకు నాటి యు.పి.ఎ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తెచ్చిందన్నారు. దీని వల్ల వలసలు నివారించి వ్యవసాయ కార్మికులు, పేదల ఉపాధి కోసం ఉపయోగపడిరదన్నారు. ఈ చట్టాన్ని పేరు మార్చి నిర్వీర్యం చేసే ప్రయత్నం కేంద్రం చేస్తుందన్నారు. ఈ విధానాలను ప్రతిఘటించాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం బి.జె.పి, ఆర్.ఎస్.ఎస్‌ల ఉపరంగంగా మారిపోయిందన్నారు. ఓటర్ల ప్రత్యేక సవరణ పేరుతో బి.జె.పికి వ్యతిరేకంగా వున్న ఓట్లను తొలిగిస్తుందన్నారు. ఇది అప్రజాస్వామిక చర్యలన్నారు. జాతీయోద్యమంలో కీలకపాత్ర పోషించిన గాంధీ, నెహ్రు, సుభాష్‌చంద్ర బోస్ వంటి వారి చరిత్రలను మరుగున పర్చే ప్రయత్నం చేస్తుందన్నారు.



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా కేంద్రం బాటలోనే పనిచేస్తుందని, రాజధాని నిర్మాణం, ఔటర్‌రింగ్‌రోడ్డు, రైల్వేలెఎన్లు, పారిశ్రామికాకరణ పేరుతో లక్షలాది ఎకరాల సాగుభూములను భూ సమీకరణ పేరుతో సమీకరించి కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. వెనుజులాపై అమెరికా అప్రజాస్వామికంగా దాడిచేసి అధ్యక్షుని అపహరించి అమెరికాకు తరలించడం, ఇరాన్ పై దాడికి ప్రయత్నించడం సామ్రాజ్యవాద దురహంకారానికి నిదర్శనమన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సిపియం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, నల్లమడ ఆధునికరణ కోసం నిధులు కేటాయించాలని కోరారు. జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాలు, వివిధ రకాల పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ఈ నెల 29 నుండి ఫిబ్రవరి 1 వరకు గుంటూరులో జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ విస్తృత సమావేశాలను జయప్రదం చేయాలని , దీనికోసం విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే జాతీయ సమ్మెలో కార్మికులు, రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ఈ సమావేశంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎమ్.రవి, బూరుగు వెంకటేశ్వర్లు, ఎన్.భావన్నారాయణ, కె.నళినికాంత్, జిల్లా కమిటీ సభ్యులు ఎల్.అరుణ, కె.అజయ్‌కుమార్, దుర్గారావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గపురిలో పారిశుద్ధ్య పనుల పరిశీలన చేసిన ఎమ్మెల్యే అరవిందబాబు

## మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర నిధులు మంజూరు చేయిస్తాం: ఎమ్మెల్యే



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 18 : నరసరావుపేట పట్టణంలోని గుంటూరు రోడ్డులో ఉన్న స్వర్గపురిలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య సిబ్బంది చేపడుతున్న పనులు, డ్రైనేజీ శుభ్రపరిచే విధానం, చెత్త తొలగింపు తదితర అంశాలపై ఆయన అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వర్గపురి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత లోపించకుండా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా సందర్శకులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని నియమించి పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయాలని అయన సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వర్గపురిలో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వీధిలైట్లు ఏర్పాటు, శాశ్వత పారిశుద్ధ్య ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులు చేపడతామని, స్వర్గపురిని మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే పట్టణంలో ఉన్న అన్ని స్మశానవాటికలు, స్వర్గపురుల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి దశలవారీగా పనులు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, అందుకు అనుగుణంగా తాము పనిచేస్తున్నామని అన్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి రవికిరణ్ ఆర్థిక సాయం

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 18:

భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో నివసించే మన్నెం గోపి కుమార్తె 9వ తరగతి చదువుతున్న శిరీష క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపల్లి రవికిరణ్ అనుచరులచే రూ 20000 లు ఆర్థిక సహాయాన్ని అందజేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జా రవి,లుక్క అశోక్,కాట్రగడ్డ గోపాల్,కాట్రగడ్డ పవన్,ఉయ్యూరు కృష్ణ,గుర్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతాపార్టీ విస్తృతస్థాయి సమావేశం..

## - అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు .



బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 18.

ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్రా శివన్నారాయణ విచ్చేశారు ఇందులో పార్టీ బలోపేతం కొరకు గ్రామస్థాయి బూతు స్థాయిలో నిర్వహించవలసిన కార్యక్రమాలను చర్చించడం జరిగింది. ఇప్పటి వరకు వచ్చిన నామినేటెడ్ పోస్టులను వివరించారు ఈసంవత్సరం కాలంలో గుంటూరులో జరిగిన కార్యక్రమాలను కార్యకర్తలతో పంచుకున్నారు కొంతమంది మండల అధ్యక్షులుగా, మోర్చా అధ్యక్షులను భారతీయ జనతాపార్టీ గుంటూరు జిల్లా తరపున ప్రకటించారు. పండిట్ దీన్ దయాళ్ జీ విజయవాడ కు వచ్చి 60 సంవత్సరాలు పూర్తి కావడం అదేవిధంగా విజయవాడ మున్సిపల్ స్టేడియంలో భారతీయ జనసంఘ్ జాతీయ సభల్లో ఏకాత్మ మానవత దర్శనం ఇక్కడ ప్రకటించారు ఈసందర్భంగా ఈనెల 23 24వ తేదీలలో విజయవాడలో జరగబోయే పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి వారి యొక్క ఔన్నత్యం, అలాగే పార్టీకి చేసినటువంటి విశేష సేవలు పార్టీని పెంచినటువంటి విధానం, ఏకాత్మతా మానవవాదం మీద వర్క్ షాప్ జరుగుతుందని తెలియజేశారు. మండలాధ్యక్షులు, మండల స్థాయిలో, గ్రామస్థాయిలో బూతు స్థాయిలో, ఏ విధంగా పనిచేయాలో, కార్యకర్తలను కలుపుకొని, పార్టీని ఏ విధంగా బలోపేతం చేయాలో, వివరించారు. ఇందులో పార్టీ బలోపేతం కొరకు గ్రామస్థాయి బూతు స్థాయిలో నిర్వహించవలసిన కార్యక్రమాలను చర్చించడం జరిగింది.జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో జాతీయ స్పైసెస్ బోర్డ్ సభ్యులు కొత్తూరు వెంకట సుబ్బారావు రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ ఈదర శ్రీనివాసరెడ్డి, కొక్కెర శ్రీనివాస్, పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై వి సుబ్బారావు మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫైరోజ్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాస్, బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు సుగుణ, సరోజిని, విమలాదేవి, సాదు రామకృష్ణ, కుందురు నాగేశ్వరావు జిల్లా కార్యదర్శులు, మండల అధ్యక్షులు, మండల కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పి.జి.ఆర్.ఎస్ అర్జీ స్థితిని 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు..

## -జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా..



పెన్ పవర్,గుంటూరు, జనవరి 18 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్), రెవెన్యూ క్లినిక్ లను సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

పి.జి.ఆర్.ఎస్, రెవెన్యూ క్లినిక్ లను ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరం ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ రెవెన్యూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించేందుకు జిల్లా స్థాయి రెవెన్యూ క్లినిక్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. రెవిన్యూ క్లినిక్ లలో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, గుంటూరు, తెనాలి రెవిన్యూ డివిజనల్ అధికారులు గ్రామ స్థాయి రికార్డులతో హాజరు అవుతారని తెలిపారు. మండలాల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేసి, ప్రజల నుంచి అర్జీలను నేరుగా స్వీకరించి నమోదు చేయడంతో పాటు, సమస్యల స్వరూపాన్ని బట్టి అక్కడికక్కడే పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. అప్పటికప్పుడే పరిష్కారం చేయలేని సమస్యలను వారం రోజులలో పరిష్కారం చేయుటకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను డివిజనల్, మండల రెవిన్యూ అధికారులు సమర్పిస్తామని వివరించారు.

రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు..

రెవెన్యూ క్లినిక్ కు నాలుగు కౌంటర్ లు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు.

మొదటి కౌంటర్లో కొత్త డి పట్టా మంజూరు, డి పట్టాదారుని పేరు

రెవెన్యూ రికార్డులలో నమోదు చేయుట, ప్రభుత్వ మరియు ప్రైవేటు భూముల ఆక్రమణ, నిషేధిత భూములు 22 (ఏ) నుండి తొలగించుట, కొత్త ఇండ్ల స్థలము పట్టాకు అర్జీలు సమర్పించవచ్చని అన్నారు.

రెండవ కౌంటర్లో భూ సేకరణ సమస్యలు, సి.ఆర్.డి.ఏ సమస్యలు, అర్బన్ ల్యాండ్ సీలింగ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిహారం, పౌర సరఫరాలకు సంబంధించిన అంశాలు, ఎఫ్ఎంసి, కులం, పుట్టిన తేదీ, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర సర్టిఫికెట్లకు, మీ సేవకు సంబంధించినవి తీసుకోవడం జరుగుతుందన్నారు.

మూడవ కౌంటర్లో సుమోటో సవరణలు, ప్రైవేటు భూముల వివరాలు రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయుట, కొరిలేషన్ సవరణలు, ఆర్ఓఆర్ సమస్యలు, సివిల్ తగాదాలు, భూమి మార్పిడి - వ్యవసాయం నుండి వ్యవసాయేతర అంశాలు సమర్పించాలన్నారు.

నాలుగవ కౌంటర్లో రీసర్వే సమస్యలు, సర్వే సబ్ డివిజన్ మరియు ఎఫ్ లైన్ హద్దులకు, ఇతర సర్వే సమస్యలకు సంబంధించిన అంశాలు సమర్పించాలని తెలిపారు.

మీకోసం వెబ్ సైట్ లో ఆర్జీలు సమర్పించవచ్చు

ప్రజలు తమ సమస్యలను మీకోసం వెబ్ సైట్ లోను అర్జీలు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. అర్జీల వివరాలు

(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో నమోదు చేసుకోవచ్చని చెప్పారు. పి.జి.ఆర్.ఎస్ ను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పి.జి.ఆర్.ఎస్ లో సమర్పించిన అర్జీల స్థితిని 1100 టోల్ ఫ్రీ ఫోన్ నంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. అర్జీలను మీకోసం వెబ్ సైట్ లోను సమర్పించవచ్చని చెప్పారు.

# కోడెల శివప్రసాదరావు స్టేడియంను సందర్శించిన జనసేన పార్టీ నాయకులు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి

జనవరి 18 : జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలాని ఆదేశానుసారం, ఆదివారం నాడు జనసేన పార్టీ నాయకులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, దివంగత డాక్టర్ కోడెల శివప్రసాదరావు క్రీడలను ప్రోత్సహించి, గ్రామీణ ప్రాంతాలలోని నైపుణ్యం గల యువతను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో నరసరావుపేటలో డాక్టర్ కోడెల శివప్రసాదరావు పేరుతో క్రీడా ప్రాంగణాన్ని నిర్మించారు. ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరువాత, అప్పటి అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం హయంలో శాప్ రీజినల్ అకాడమీని కూడా నెలకొల్పారు. డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు ఉన్నంతకాలం స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతులను దశలవారీగా నెలకొల్పుతూ వచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్టేడియం పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యింది. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన కూడా క్రీడా ప్రాంగణం అభివృద్ధికి నోచుకోవడం లేదు. స్టేడియంలో ఎటు చూసిన వసతుల లేమితో దర్శనమిస్తుంది. స్టేడియం ఇన్చార్జి నిర్వహణ, అధికార పార్టీ నాయకుల పర్యవేక్షణ లోపంతో స్టేడియం పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. నరసరావుపేట, పరిసర గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులు ఉచితంగా క్రికెట్ ప్రాక్టీస్ చేసుకోవటానికి, క్రొత్తగా నేర్చుకునేందుకు ఏర్పాటుచేసిన నెట్ ను స్టేడియం సిబ్బంది అర్థంతరంగా తొలగించడం జరిగిందన్నారు. దీంతో క్రికెట్ ఆడుకునేందుకు వచ్చే యువకులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. స్టేడియంలో బాస్కెట్బాల్ కోర్టు ఉన్నా కూడా కోచ్ లేకపోవడంతో గత మూడు సంవత్సరాల నుంచి బాస్కెట్బాల్ ఆడుతున్న క్రీడాకారులకు ఎటువంటి జిల్లాస్థాయి పోటీలకు కూడా నోచుకోలేకపోతున్నారు. ప్రతిరోజు స్టేడియంలో ఉదయం, సాయంత్రం కొన్ని వందల మంది వాకింగ్ చేస్తూ ఉంటారు. కొన్ని వందల మంది పిల్లలు, క్రీడాకారులు ఆటలు ఆడుతూ ఉంటారు. అలాంటి వాళ్ళకి కనీసం తాగేందుకు మంచినీళ్ల సౌకర్యం కూడా కల్పించలేకపోవడంపై క్రీడాకారులు, వాకర్స్ తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.

ఇక స్టేడియంలో పారిశుధ్యం అద్వాన్నంగా మారిందన్నారు. స్టేడియం ఆనుకొని ఉన్న గృహాల నుంచి వ్యర్ధపదార్థములు స్టేడియంలోకి వస్తూ ఉండటంతో ఆ ప్రాంతమంతా మురికికూపంగా మారిందన్నారు. ముఖ్యంగా వర్షం పడినప్పుడు స్టేడియంలో నుండి నీరు బయటకు పోవడానికి డ్రైనేజీ లేకపోవడం వల్ల స్టేడియంలో నిలిచిపోయి స్టేడియం పాడైపోతుందని చెప్పారు. ఇక స్విమ్మింగ్ పూల్ గత కొన్ని నెలలుగా పూర్తిగా నిరుపయోగముగా పడి ఉంది. ప్రతిరోజు కానిస్టేబుల్స్ పోస్ట్ ల కోసం ట్రైనింగ్స్ తీసుకుంటున్న మహిళలు, పురుషులకు గ్రౌండ్ సరిగా లేకపోవడం, అలాగే ఇక్కడ సరైనటువంటి ట్రైనర్ ఎవరు లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. స్టేడియానికి వచ్చే వాళ్లు ఇష్టానుసారంగా స్టేడియంలో వ్యవహరిస్తూ ఉండటంతో అక్కడి సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని వాకర్స్, క్రీడాకారులు వాపోతున్నారు. నెట్ లేకపోవడంతో అక్కడ క్రికెట్ ఆడుతున్న బంతులు తమకు తగులుతున్నాయని వాకర్స్ చెబుతున్నారని చెప్పారు.

స్టేడియంలోకి లోపలికి వెళ్లే దారికి అడ్డంగా తోపుడు బండ్లు, తాత్కాలిక షాపులు, వాహనాలు అడ్డంగా ఉండటంతో లోపలికి స్టేడియం లోపలికి వెళ్ళేందుకు పలువురు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అంతే కాకుండా స్టేడియం వెలుపల తాత్కాలిక షాపులు



వేసుకొని ఆక్రమణలు చేసుకుంటున్నారని, అంతేకాకుండా స్టేడియం వాచ్ మెన్స్ సరిగా లేకపోవడంతో రాత్రిపూట అసంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కుటమి ప్రభుత్వం క్రీడా స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన వసతులను, అన్ని క్రీడలకు సంబంధించిన కోచ్ లను ఏర్పాటు చేయాలని, వాచ్మెన్లను నియమించాలని కోరారు. పర్యవేక్షణ లోపం లేకుండా స్టేడియం ఇన్చార్జి చూడాలని కోరుతున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో షేక్ అద్రుఫ్ ( అధికార ప్రతినిధి ), ఆర్కే యాదవ్ ( ప్రధాన కార్యదర్శి ), కిష్టం శెట్టి ఏడుకొండలు,
తెడ్ల వెంకటేశ్వర్లు, గురజాల వాసు,
షేక్ బాషా, హనుమంతరావు, పి పార్ధసారధి, నాని, అంబటి రేణుక,
జడా శ్రావణి మొదలగు వారు పాల్గొన్నారు.

# విడదల రజని సారథ్యంలో చిలకలూరిపేటలో కార్యకర్తల వ్యూహాత్మక సమావేశం

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 18:

చిలకలూరిపేట: పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో శనివారం సంస్థ గత కమిటీ నిర్మాణ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం మరియు నియోజకవర్గ కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి విడదల రజిని అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు, చిలకలూరిపేట నియోజకవర్గ పరిశీలకుడు చిట్టా విజయ్ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడిన టిజేఆర్ సుధాకర్ బాబు పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గంలో మండల, పట్టణ, గ్రామ స్థాయిలలో బాధ్యతలు స్వీకరించిన నాయకులు, కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తించి ముందుకు తీసుకువెళ్తారని ఆయన అభిప్రాయపడ్డారు. విడదల రజిని రాష్ట్ర రాజకీయాలలో గణనీయ స్థాయి గుర్తింపు పొందిన నాయకురాలని, ముఖ్యమంత్రి జగన్ సైతం ఆమె సలహాలు తీసుకునే నాయకత్వం ఉన్నదని చెప్పారు. తాను చిలకలూరిపేట నియోజకవర్గంలోని తూబాడు గ్రామానికి చెందినవాడినని, కాబట్టి ఈ నియోజకవర్గం బలోపేతానికి ప్రత్యేకమైన బాధ్యత వహిస్తానని తెలిపారు.

పరిశీలకుడు చిట్టా విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా అధినాయకత్వం ఈ స్పెషల్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తుందని చెప్పారు. గతంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుంటూ కార్యకర్తలకు భరోసా కల్పించే విధంగా పార్టీ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

మాజీ మంత్రి విడదల రజని మాట్లాడుతూ వార్డు స్థాయి, గ్రామ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసి పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. అదే భాగంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో పరిశీలకుల నియామకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుధాకర్ బాబును జిల్లా టాస్క్ ఫోర్స్ కింద జిల్లా అధ్యక్షుడిగా పార్టీ నియమించినట్లు వెల్లడించారు. త్వరలో తానే స్వయంగా ప్రతి గ్రామం, ప్రతి వార్డుకు పరిశీలకుల నియామకాన్ని పూర్తి చేస్తానని చెప్పారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.





# ఎంపీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 18:

స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకుని, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు బాపట్ల ఎంపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ అనుచరులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ, తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు సాదు నాగేశ్వరావు, నక్క ప్రకాష్ రావు, భోగిరి పృధ్వీ రాజ్, గావిని దుర్గ ప్రసాద్, కర్నేటి ఏడకొండలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక.. కమిషనర్ కె.మయూర్ అశోక్..

బపెన్ పవర్, గుంటూరు, జనవరి, 18.



సోమవారం గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా జిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు జిఎంసి మెయిన్ ఆఫీస్ లోని కాల్ సెంటర్ 0863-2345103 లేదా వాట్సప్ నం.9849908391 కి ఫిర్యాదులు అందించవచ్చని పేర్కొన్నారు..

# సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 18:

చిలకలూరిపేట : వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యసేవల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) నగదు చెక్కుల్ని మాజీమంత్రి ప్రత్తిపాటి స్వయంగా లబ్ధిదారులకు, వారి కుటుంబసభ్యులకు అందించారు. చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో 57 మందికి రూ.22.55 లక్షల విలువైన నగదు చెక్కుల్ని ఆయన స్వయంగా అందించారు. చెక్కుల తీసుకున్నవారితో మాట్లాడిన ప్రత్తిపాటి.. అనారోగ్య సమస్యలతో ఎవరూ ఎలాంటి ఇబ్బందులు పడటానికి వీల్లేదని, ప్రజల ఆరోగ్య రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమిప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రావతి సమేత శ్రీ భావన ఋషి స్వామి వారి కళ్యాణం

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 18:

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని అద్దేపల్లి గ్రామంలో భట్టిప్రోలు..అద్దేపల్లి తిరువీధుల వారి సీతారామ మందిర ప్రాంగణంలో వేంచేసి యున్న శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనా ఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ పూజలో తిరువీధుల కాళిదాసు (సిద్ధాంతి)..మాధవి దేవి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.స్వామి వారి పూజను వంగర చలమయ్య సిద్ధాంతి జరిపించారు. అనంతరం 1000 మందికి సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాలను తిరు వీధుల లక్ష్మీ సుందర్రావు, తిరువీధుల వెంకటరమణ, రామకృష్ణ,తిరువీధుల వెంకటేశ్వర్లు(యూత్) తిరువీధుల శివశంకరరావు,తిరు వీదుల దేవాజీ, తిరువీధుల బాలాజీ, పెద్దిరాజులు, సాంబశివరావు తదితరులు పర్యవేక్షించారు.




# రాత్రి భోజనం ఆలస్యంగా తీసుకుంటే..
# డయాబెటిస్ వస్తుందా?

**హైదరాబాద్ పెన్ పవర్:** చాలా మంది రాత్రి వేళ ఆలస్యంగా భోజనం తీసుకోవడాన్ని సాధారణ అలవాటుగా భావిస్తారు. కానీ ప్రభావం వెంటనే గుర్తించబడకపోయినా అది క్రమంగా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీర సమతుల్యత దెబ్బతింటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలి ఆరోగ్యంలో అనేక మార్పులకు దారితీసింది. పని, మొబైల్ ఫోన్ల అధిక వినియోగం,మారుతున్న జీవనశైలి కారణంగా ఆహారపు అలవాట్లు చెదిరిపోతున్నాయి. అందువల్ల చాలామంది ఆలస్యంగా తినడం అలవాటు చేసుకున్నారు. దానిని సాధారణ అలవాటుగా భావిస్తారు. కానీ ప్రభావం వెంటనే గుర్తించబడకపోయినా అది క్రమంగా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీర సమతుల్యత దెబ్బతింటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కాబట్టి రాత్రి ఆలస్యంగా తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయా? రాత్రిపూట ఆలస్యంగా తినడం, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం మధ్య బలమైన సంబంధం ఉందని నిపుణులు చెబుతారు. భోజన సమయం చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందని అనేక అధ్యయనాలు సైతం నిరూపించాయి. అందుకే ఈ అలవాటు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి ప్రకారం.. ఒక వ్యక్తి ఆలస్యంగా భోజనం చేసినప్పుడు, శరీరం దానిని ప్రాసెస్ చేయడం కష్టమవుతుంది. పగటిపూట కంటే రాత్రిపూట శరీరం నెమ్మదిగా పనిచేస్తుంది. అలాంటి సందర్భంలో తినే ఆహారం వెంటనే శక్తిగా మారదు. అందువల్ల, రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరగవచ్చు. ముఖ్యంగా తీపిగా ఉండే భోజనం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అధిక చక్కెర స్థాయిలు కేవలం



మధుమేహ వ్యాధిగ్రస్తులకు మాత్రమే సమస్య కాదు. ఆరోగ్యకరమైన వ్యక్తికి కూడా, రాత్రి ఆలస్యంగా తినే అలవాటు భవిష్యత్తులో సమస్యలకు దారితీస్తుంది. ఎక్కువ రోజులు ఈ అలవాటు కొనసాగించడం వల్ల శరీర చక్కెర నియంత్రణ వ్యవస్థ బలహీనపడుతుంది. క్రమంగా, ఇది ఇన్సులిన్‌ను ప్రభావితం చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయి సాధారణం కంటే ఎక్కువగా పెరగడం ప్రారంభమవుతుంది. ఈ అలవాటు మధుమేహం క్రమంగా ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ సకాలంలో సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# బట్టల్లో యూరిన్ పడిపోతుందా!




**హైదరాబాద్ పెన్ పవర్:** మూత్ర ఆపుకొనలేని స్థితి అనేది చాలా మందిని వేధించే సమస్య. ఓవర్‌యాక్టివ్ బ్లాడర్, స్ట్రెస్ యూరినరీ ఇంకంటినెన్స్, ఓవర్‌ఫ్లో ఇంకంటినెన్స్ వంటి వివిధ రకాలు ఉన్నాయి. డయాబెటిస్, మెనోపాజ్, బలహీనమైన కండరాలు వంటివి ప్రధాన కారణాలు. సరైన నిర్ధారణ, చికిత్సల ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చు. మూత్ర ఆపుకొనలేని స్థితి (యూరినరీ ఇంకంటినెన్స్) అనేది చాలా మంది వృద్ధులను, ముఖ్యంగా మహిళలను, వేధించే ఒక సాధారణ ఆరోగ్య సమస్య. దీని వల్ల వ్యక్తిగత జీవితంపై తీవ్ర ప్రభావం పడుతుంది, సామాజిక కార్యకలాపాలకు దూరం కావాల్సి రావచ్చు. యూరిన్ లీకేజ్, దుర్వాసన, మూత్రం రంగులో మార్పు వంటి లక్షణాలతో బాధపడుతున్న ఒక 50 ఏళ్ల వ్యక్తి ప్రశ్నకు సమాధానంగా, వైద్యులు ఈ సమస్య గురించి కారణాలు, చికిత్సా పద్ధతులను వివరించారు.మూత్రం ఆపుకొనలేని స్థితి ప్రధాన రకాలు: 1. ఓవర్‌యాక్టివ్ బ్లాడర్: ఈ స్థితిలో బ్లాడర్ పరిమాణం చిన్నదై, తరచుగా మూత్ర విసర్జన చేయాలనే బలమైన కోరిక కలుగుతుంది. బ్లాడర్‌కు వెళ్లే లోపల కూడా మూత్రం లీక్ కావచ్చు. దీర్ఘకాలిక మధుమేహం (5–6 సంవత్సరాలకు పైగా) ఉన్నవారిలో బ్లాడర్ కండరాలు ప్రభావితమై ఈ సమస్య రావొచ్చు. అలాగే, పోస్ట్ మెనోపాజల్ తర్వాత హార్మోన్ల మార్పుల వల్ల బ్లాడర్ కండరాలు బలహీనపడి, ఇరిటబిలిటీ పెరిగి, బ్లాడర్ సామర్థ్యం తగ్గిపోవడం కూడా ఒక కారణం. దీనివల్ల తరచుగా, హఠాత్తుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది. 2. స్ట్రెస్ యూరినరీ ఇంకంటినెన్స్: దగ్గినా, తుమ్మినా, నవ్వినా, లేదా ఏదైనా శారీరక శ్రమ చేసినా మూత్రం లీక్ అవ్వడం దీని లక్షణం. హార్మోన్ల క్షీణత, వయసు పెరగడం, లేదా ప్రసవాల కారణంగా గర్భసంచి చుట్టూ ఉన్న పెల్విక్ కండరాలు (పెల్విక్ ఫ్లోర్ మజిల్స్) బలహీనపడటం వల్ల ఇది సంభవిస్తుంది. కడుపుపై ఒత్తిడి పెరిగినప్పుడు ఈ బలహీన కండరాలు మూత్రాశయాన్ని సరిగా నిలువరించలేవు. 3. మిశ్రమ ఇంకంటినెన్స్: ఇది ఓవర్‌యాక్టివ్ బ్లాడర్, స్ట్రెస్ యూరినరీ ఇంకంటినెన్స్ లక్షణాల కలయిక. అంటే, దగ్గినా, తుమ్మినా మూత్రం లీక్ అవ్వడం, అలాగే మూత్రం వచ్చినప్పుడు ఆపుకోలేకపోవడం వంటి రెండు సమస్యలు ఒకేసారి ఉండవచ్చు.

4. ఓవర్‌ఫ్లో ఇంకంటినెన్స్: ఈ రకంలో, బ్లాడర్ సరిగ్గా ఖాళీ అవ్వదు. దీనివల్ల మూత్రాశయం నిండిపోయి, మూత్రం నిరంతరం చుక్కలు చుక్కలుగా లీక్ అవుతుంది. దీర్ఘకాలిక మధుమేహం ఉన్నవారిలో బ్లాడర్ పంపింగ్ సామర్థ్యం తగ్గిపోవడం, మూత్రం మిగిలిపోవడం వల్ల బ్లాడర్ పూర్తి అయ్యే సంవేదన తెలియక, అది నిండిపోయి ఓవర్‌ఫ్లో అవుతుంది.ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ నిర్ధారణ: యూరోడైనమిక్ స్టడీ అనే పరీక్ష ద్వారా బ్లాడర్ ప్రెషర్‌లను, లీకేజ్ ఎప్పుడు జరుగుతుందో అంచనా వేస్తారు. దీనిలో బ్లాడర్‌లోకి చిన్న ట్యూబ్ ద్వారా నీటిని పంపి పరిశీలిస్తారు. ఓవర్‌ఫ్లో ఇంకంటినెన్స్ చికిత్స: కొన్ని రోజులు యూరిన్ పైపు (కేథెటర్) అమర్చడం, ఆపై సిఐసి (క్లీన్ ఇంటర్‌మిటెంట్ కేథెటరైజేషన్) అంటే ప్రతి నాలుగు గంటలకు ఒకసారి పైపును స్వయంగా పెట్టుకుని తీయడం వంటి శిక్షణ ఇస్తారు. బ్లాడర్ పంపింగ్‌ను మెరుగుపరచడానికి మందులు కూడా ఇస్తారు. ఈ పద్ధతుల ద్వారా లీకేజ్‌ను గణనీయంగా తగ్గించవచ్చు. స్ట్రెస్ ఇంకంటినెన్స్ చికిత్స: కీగెల్ ఎక్సర్‌సైజులు (పెల్విక్ ఫ్లోర్ ఎక్సర్‌సైజులు) కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. అయితే, కొన్నిసార్లు ఈ వ్యాయామాలు సరిగా స్పందించకపోవచ్చు లేదా లీకేజ్ ఎక్కువగా ఉన్నప్పుడు “స్లింగ్ సర్జరీలు” అనే శస్త్రచికిత్సలు అవసరం కావచ్చు. ఈ ఆపరేషన్ల ద్వారా మూత్రం లీకేజ్‌ను పూర్తిగా నివారించవచ్చు. ఈ సమస్యతో బాధపడేవారు తక్షణమే వైద్య నిపుణులను సంప్రదించి, సరైన నిర్ధారణ, చికిత్స పొందడం ద్వారా సాధారణ జీవితాన్ని గడపవచ్చు.

# స్టెంట్ వేసిన తర్వాత కూడా గుండెపోటు వస్తుందా..?

**హైదరాబాద్ పెన్ పవర్:** నేటి ప్రపంచంలో, గుండె జబ్బులు, దాని చికిత్స గురించి ఇంటర్నెట్‌లో చాలా సమాచారం అందుబాటులో ఉంది. దీంతో రోగులు, వారి కుటుంబాలు తరచుగా గందరగోళానికి గురవుతారు. ముఖ్యంగా కార్డియాక్ స్టెంట్లకు సంబంధించి, ప్రశ్న పదేపదే తలెత్తుతుంది. స్టెంట్ వేసిన తర్వాత కూడా గుండెపోటు వస్తుందా? స్టెంట్ వేసిన తర్వాత కూడా గుండెపోటు వచ్చే అవకాశం పూర్తిగా తొలగించినట్లు కాదని వైద్యులు స్పష్టంగా చెబుతున్నారు. నేటి ప్రపంచంలో, గుండె జబ్బులు, దాని చికిత్స గురించి ఇంటర్నెట్‌లో చాలా సమాచారం అందుబాటులో ఉంది. దీంతో రోగులు, వారి కుటుంబాలు తరచుగా గందరగోళానికి గురవుతారు. ముఖ్యంగా కార్డియాక్ స్టెంట్లకు సంబంధించి, ప్రశ్న పదేపదే తలెత్తుతుంది. స్టెంట్ వేసిన తర్వాత కూడా గుండెపోటు వస్తుందా? స్టెంట్ వేసిన తర్వాత కూడా గుండెపోటు వచ్చే అవకాశం పూర్తిగా తొలగించినట్లు కాదని వైద్యులు స్పష్టంగా చెబుతున్నారు. గుండెకు రక్తాన్ని తీసుకువెళ్ళే ధమనులలో కొలెస్ట్రాల్ నిక్షేపాలు దారిని ఇరుకుగా చేసినప్పుడు స్టెంట్ అమరుస్తారు. ఇది సాధారణ రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించడానికి, మూసుకుపోయిన సిరలోకి చొప్పించబడే లోహపు మెష్. గుండెపోటు తర్వాత లేదా తీవ్రమైన అడ్డంకులు ఉన్న సందర్భాల్లో సిరను తెరిచి ఉంచడానికి సహాయపడుతుంది. గుండెకు తగినంత రక్త ప్రసరణను నిర్ధారించడానికి సాధారణంగా స్టెంట్ అమరుస్తారు.

స్టెంట్ ఒక నిర్దిష్ట సిరను తెరుస్తుంది. కానీ అది గుండెలోని అన్ని ధమనులను రక్షించదు. రోగి అనారోగ్యకరమైన జీవనశైలిని కొనసాగిస్తే, వేయించిన, అధిక కొవ్వు పదార్థాలు తింటే, ధూమపానం చేస్తే లేదా శారీరకంగా క్రియారహితంగా ఉంటే, ఇతర గుండె ధమనులలో అడ్డంకులు ఏర్పడవచ్చు. అందుకే స్టెంట్ వేసినప్పటికీ మళ్ళీ గుండెపోటు రావచ్చు. స్టెంట్ సహజ సిరకు ప్రత్యామ్నాయం కాదు. ఆ సమయంలో ప్రాణాలను కాపాడటానికి



సహాయపడే తాత్కాలిక మద్దతు మాత్రమే. శరీరంలోకి పదేపదే స్టెంట్లను చొప్పించడం సురక్షితమైనదిగా.. శాశ్వత పరిష్కారంగా పరిగణించదంటున్నారు వైద్య నిపుణులు. మళ్ళీ గుండెపోటు వస్తే, రోగి పరిస్థితి మరింత తీవ్రంగా మారవచ్చుంటున్నారు. చికిత్స కూడా కష్టతరం కావచ్చు అని కార్డియాలజిస్ట్ వైద్య నిపుణులు వివరిస్తున్నారు. స్టెంట్ అమర్చిన తర్వాత, రోగి మునుపటి కంటే ఎక్కువగా దుర్బలంగా ఉంటాడు. రెండవ గుండెపోటుతో ప్రమాద తీవ్ర పెరుగుతుంది. చాలా సందర్భాలలో, యాంజియోప్లాస్టీ , స్టెంట్ చొప్పించడం అవసరం రావచ్చు. కొన్ని సందర్భాల్లో, శరీరం స్టెంట్‌ను అంగీకరించకపోతే, ప్రక్రియ సమయంలో ఏదైనా సమస్య ఉంటే, పరిస్థితి ప్రాణాంతకం కూడా కావచ్చు. అందుకే స్టెంట్ అమర్చిన తర్వాత నిర్లక్ష్యంగా ఉండకూడదని వైద్యులు పదేపదే హెచ్చరిస్తున్నారు. సమతుల్య ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం, సరైన సమయంలో వైద్యులు సూచించిన మందులు తీసుకోవాలి. ధూమపానం మానేయడం, ఒత్తిడిని నియంత్రించడం అనేవి స్టెంట్ తర్వాత గుండెను రక్షించుకోవడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలు. స్టెంట్ అనేది చికిత్సలో ఒక భాగం, మొత్తం చికిత్స కాదు. నిజమైన చికిత్స జీవనశైలి మార్పుల నుండి వస్తుందంటున్నారు వైద్య నిపుణులు.

## టమాటాలు ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే..
## రోగాలు కొని తెచ్చుకున్నట్లే!



**హైదరాబాద్ పెన్ పవర్:** చట్నీ నుంచి సాంబార్ వరకు ప్రతి వంటకానికి టమోటాలు అవసరం. అందుకే మనం మార్కెట్ నుంచి కాస్త ఎక్కువ మొత్తంలో టమోటాలు కొని నేరుగా ఫ్రిజ్‌లో ఉంచుతాం. ఈ విధంగా రిఫ్రిజిరేటర్‌లో టమోటాలు నిల్వ చేయడం వల్ల వాటి రుచి మారడమే కాకుండా ఆరోగ్యానికి కూడా హానికరం. టమోటాలు లేకుండా వంట చేయడం ఎవరికీ సాధ్యం కాదు. చట్నీ నుంచి సాంబార్ వరకు ప్రతి వంటకానికి టమోటాలు అవసరం. అందుకే మనం మార్కెట్ నుంచి కాస్త ఎక్కువ మొత్తంలో టమోటాలు కొని నేరుగా ఫ్రిజ్‌లో ఉంచుతాం. ఈ విధంగా రిఫ్రిజిరేటర్‌లో టమోటాలు నిల్వ చేయడం వల్ల వాటి రుచి మారడమే కాకుండా ఆరోగ్యానికి కూడా హానికరం అని నిపుణులు హెచ్చరించారు.బాగా పండిన టమోటాలను ఫ్రిజ్‌లో నిల్వ చేయవచ్చు. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం వాటిని ఐదు రోజుల కంటే ఎక్కువ నిల్వ చేయకూడదట. అతి శీతల ఉష్ణోగ్రతలు టమోటాలలో కణ నిర్మాణాన్ని దెబ్బతీస్తాయి. దీనివల్ల వాటి నాణ్యత తగ్గుతుంది. కాబట్టి మీరు వాటిని రెండు లేదా మూడు రోజుల్లో ఉపయోగించుకుంటే మంచిది. ఫ్రిజ్‌లో ఉంచవచ్చు లేదంటే వాటిని బయట గది ఉష్ణోగ్రత వద్ద ఉంచడం మంచిది. ఈ విధంగా మీరు టమోటాల పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు. సాధారణంగా టమోటాలను ఒక వారం కంటే ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో ఉంచితే, అవి బయటి వైపు బాగా కనిపించవచ్చు కానీ లోపల కుళ్ళిపోవడం ప్రారంభించవచ్చు. వంటలో ఇటువంటి టమోటాలను ఉపయోగించడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. రిఫ్రిజిరేటర్‌లో అధిక తేమ వల్ల టమోటాలు మనకు తెలియకుండానే చెడిపోతాయి. ఇటువంటి టమోటాలు తినడం వల్ల అనారోగ్యం, వాంతులు, విరేచనాలు వస్తాయి. రోగనిరోధక శక్తి బలహీనపడటం, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మీరు టమోటాలను తాజాగా ఉంచుకోవాలనుకుంటే వాటిని కొన్న వెంటనే కొన్ని రోజుల్లోనే ఉపయోగించడానికి ప్రయత్నించండి. ఫ్రిజ్‌లో నిల్వ చేసినప్పటికీ కూరగాయల కోసం కేటాయించిన డ్రాయర్‌లో ఉంచండి. టమాట లోపల నల్లటి మచ్చలు, దుర్వాసన ఉన్న టమోటాలను ఉపయోగించవద్దు.

## అరటి పండ్లు ఈ టైంలో తింటే ఎన్నో లాభాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏడాది పొడవునా లభించే పండ్లలో అరటిపండు ఒకటి. అరటిపండ్లను పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టంగా తింటారు. అయితే అరటిపండ్లను ఎల్లప్పుడు సరైన పద్ధతిలోనే తినాలి. తద్వారా వీటిల్లోని పోషకాలను పూర్తిగా పొందొచ్చు.ఏడాది పొడవునా లభించే పండ్లలో అరటిపండు ఒకటి. అరటిపండ్లను పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టంగా తింటారు. అయితే అరటిపండ్లను ఎల్లప్పుడు సరైన పద్ధతిలోనే తినాలి. తద్వారా వీటిల్లోని పోషకాలను పూర్తిగా పొందొచ్చు. ఉదయం నిద్రలేచిన తర్వాత అరటిపండ్లు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ బి6, పొటాషియం రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మలబద్ధకంతో బాధపడేవారికి ఉదయం అరటిపండ్లు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జిమ్‌కు వెళ్లే ముందు లేదా వ్యాయామం చేసే ముందు 1 లేదా 2 అరటిపండ్లు తినడం మంచిది. అరటిపండ్లలోని కార్బోహైడ్రేట్లు వ్యాయామానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. అలాగే పొటాషియం కండరాల తిమ్మిరిని నివారిస్తుంది. ఇది కండరాలను కూడా బలపరుస్తుంది. భోజనం తర్వాత అరటిపండ్లు తినడం వల్ల జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. అరటిపండ్లలోని ఫైబర్ ఆహారం జీర్ణం కావడానికి దోహదపడుతుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య ఆకలిగా అనిపించినప్పుడు జంక్ ఫుడ్ కు బదులుగా అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇది స్నాక్స్ తినే అలవాటును వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.

## టెక్నాలజీ : వాయిస్ ట్రాన్స్లేషన్తో ఒరిజినల్ వీడియోలా!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇన్‌స్టాగ్రామ్‌లో మరో కొత్త ఫీచర్ వచ్చేసింది. క్రియేటర్లకు ఈ ఫీచర్ చాలా బాగా ఉపయోగపడనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని వాడి రీల్స్ కంటెంట్‌ను ప్రాంతీయ భాషల్లోకి ట్రాన్స్‌లేట్ చేసకునేందుకు ‘వాయిస్ ట్రాన్స్‌లేషన్ణ ఫీచర్‌ను తీసుకొచ్చింది. దీంతోపాటు ‘లిప్ సింక్’ టూల్ కూడా ఉంది. ఇప్పటివరకు కేవలం ఇంగ్లిష్, హిందీ వంటి భాషలకు మాత్రమే పరిమితమైన ఈ టెక్నాలజీ తెలుగు, తమిళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ భాషల్లో అందుబాటులోకి వచ్చింది.అయితే, వీడియో కంటెంట్ ట్రాన్స్‌లేషన్?లా కాకుండా చాలా నేచురల్‌గా ఉంటుంది. పైగా రోబోటిక్ వాయిస్‌లా ఉండకుండా అచ్చం ఒరిజినల్‌లా అనిపిస్తుంది. గొంతులోని పిచ్, స్టైల్, ఎమోషన్స్‌కు తగ్గట్టు పసిగట్టి అలానే అనువదిస్తుంది. దీనికి లిప్ సింక్ ఫీచర్ కూడా తోడవ్వడంతో మాట్లాడే వ్యక్తి పెదవుల కదలికలను బట్టి ఏఐ ఆటోమేటిక్‌గా అనలైజ్ చేసి, ట్రాన్స్‌లేట్ చేసేటప్పుడు దానికనుగుణంగా కదలికలను మారుస్తుంది. కాబట్టి కంటెంట్‌ను ఏ భాషలో చూసినా ఒరిజినల్ వాయిస్‌లానే అనిపిస్తుంది. వాయిస్ మాత్రమే కాదు, వీడియో ఎడిటింగ్ డిపార్ట్‌మెంట్‌లో కూడా దేవనాగరి, బెంగాలీ, అస్సామీ స్క్రిప్ట్‌లలో కొత్త ఫాంట్‌లను తీసుకురావడం ద్వారా క్రియేటర్లు తమ వీడియోలకు వాళ్ల భాషలో క్యాప్షన్లు రాసుకోవచ్చు.

**లిమిట్స్ క్రాస్ చేయకుండా..**

సోషల్ మీడియాలో ఎక్కువసేపు టైం స్పెండ్ చేయడం కూడా మంచిది కాదని పిల్లల కోసం ఆల్రెడీ కొన్ని రూల్స్, రెగ్యులేషన్స్?ను తీసుకొచ్చింది యూట్యూబ్. పిల్లలను ఎక్కువసేపు సోషల్ మీడియాలో ఉండనివ్వకుండా, వాళ్ల యాక్టివిటీలు, చదువును ఎంకరేజ్ చేసేలా పేరెంటల్ కంట్రోల్? అనే ఫీచర్? తీసుకొచ్చింది. దీంతోపాటు ఇప్పుడు మరో అప్?డేట్?ను పంచుకుంది. అదేంటంటే.. పిల్లలు యూట్యూబ్ షార్ట్స్‌ను ఎంతసేపు చూడాలో టైం లిమిట్ పెట్టొచ్చు. అంతేకాదు, త్వరలోనే షార్ట్స్ ఫీడ్‌ను పూర్తిగా జీరోకి సెట్ చేసే చాన్స్ కూడా ఉందట. అవసరాన్ని బట్టి ఒకరోజు కంప్లీట్ షార్ట్స్‌ను ఆపేయడం లేదా ఎంటర్‌టైన్‌మెంట్ కోసం 60 నిమిషాల వరకు లిమిట్ పెట్టొచ్చు.

15 నిమిషాలు, అరగంట, 45 నిమిషాలు, గంట లేదా రెండు గంటలుగా షార్ట్స్? టైమ్?ని సెట్? చేసుకోవచ్చు. సూపర్‌వైజ్డ్ యూట్యూబ్ అకౌంట్‌లలో బెడ్ టైం, ‘టేక్ ఎ బ్రేక్ణ రిమైండర్లను కూడా కస్టమైజ్ చేసుకోవచ్చు. దీంతోపాటు టీనేజర్లకు ఉపయోగపడేలా కంటెంట్?ను అందించడమే లక్ష్యంగా కొత్తగా క్రియేటర్ గైడ్‌ను తీసుకొచ్చింది. ఈ క్రమంలో ఖాన్ అకాడమీ, క్రాష్ కోర్స్, టెడ్–ఎడ్ లాంటి ఎడ్యుకేషనల్ వీడియోలను టీనేజర్లకు ఎక్కువగా సూచించనుంది. వీటిని యూత్ అడ్వైజరీ కమిటీ, యూసీఎల్?ఏకి చెందిన సెంటర్ ఫర్ స్కాలర్స్ అండ్ స్టోరీటెల్లర్స్‌తో కలిసి డిజైన్? చేసినట్టు తెలిపింది. అమెరికన్ సైకలాజికల్ అసోసియేషన్, బోస్టన్ చిల్డ్రెన్స్ హాస్పిటల్స్?కు చెందిన డిజిటల్ వెల్‌నెస్ ల్యాబ్‌తోపాటు అంతర్జాతీయ సంస్థల ఎక్స్‌పర్ట్స్ దీనికి సపోర్ట్ ఇచ్చారు. రాబోయే రోజుల్లో అప్‌డేటెడ్ సైన్ అప్ విధానంతో టీనేజర్లకు ఆటోమేటిక్?గా అండర్–18 ప్రొటెక్టెడ్ అకౌంట్‌లలోకి తీసుకొచ్చేలా యాప్?లోనే వెసులుబాటు కల్పించింది.

# సుందర్ స్థానంలో ఆల్ రౌండర్ కాకుండా స్పిన్నర్‌కు ఛాన్స్ ..




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం కారణంగా న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌కు దూరమయ్యాడు. సెలెక్టర్లు అతని స్థానంలో లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌ను జట్టులోకి తీసుకున్నారు. వడోదరలో కివీస్‌తో జరిగిన తొలి వన్డేలో బౌలింగ్ చేస్తున్నప్పుడు సుందర్ పక్కటెముకల కండరాల గాయానికి గురయ్యాడు. కొన్ని రోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించగా.. అతను బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు వెళ్తాడని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా శుక్రవారం ప్రకటించారు. అయితే సుందర్ స్థానంలో ఇప్పుడు స్పెషలిస్ట్ స్పిన్నర్ ను ఎంపిక చేయడం చర్చనీయాంశంగా మారుతోంది.

స్వదేశంలో వరల్డ్ కప్ జరగడంతో టీమిండియాకు స్పిన్ ఆల్ రౌండర్ కంటే స్పెషలిస్ట్ స్పిన్నర్ అవసరం ఎక్కువగా ఉంది. పైగా సుందర్ ను రీప్లేస్ చేసే స్పిన్ ఆల్ రౌండట జట్టులో లేదు. కృనాల్ పాండ్య అంతర్జాతీయర్ క్రికెట్ ఆడి నాలుగు సంవత్సరాలు దాటింది. నేరుగా వరల్డ్ కప్ కు తీసుకొని వచ్చి ఆడించడం రిస్క్ అవుతోంది. మరోవైపు రియాన్ పరాగ్ రూపంలో స్పిన్ ఆప్షన్ ఉన్నప్పటికీ ఈ యువ క్రికెటర్ పూర్తి ఫిట్ నెస్ తో లేదని తెలుస్తోంది. ఈ సంగతి పక్కన పెడితే వరల్డ్ కప్ స్క్వాడ్ లో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి రూపంలో ఇద్దరు స్పిన్నర్లు మాత్రమే ఉన్నారు. స్వదేశంలో స్పిన్ ట్రాక్స్ ఉండడంతో సెలక్టర్లు బిష్ణోయ్ వైపే మొగ్గు చూపారు.

**తొలి వన్డే ఆడుతూ సుందర్ కు గాయం:**

ఆదివారం (జనవరి 11) వడోదర వేదికగా జరిగిన తొలి వన్డేలో సుందర్ బౌలింగ్ చేస్తూ అసౌకర్యానికి గురయ్యాడు. 5 ఓవర్లు బౌలింగ్ చేసి 27 పరుగులు ఇచ్చి మ్యాచ్ మధ్యలోనే వైదొలిగాడు. ఆ తర్వాత బ్యాటింగ్ జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు 8వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. మ్యాచ్ తర్వాత సుందర్ కు ఎడమ పక్కటెముకలు

గాయం అయినట్టు తేలింది. సుందర్ కు సైడ్ స్ట్రెయిన్ ఉందని మ్యాచ్ తర్వాత స్కాన్ కోసం వెళ్తాడని మ్యాచ్ తర్వాత కెప్టెన్ గిల్ తెలిపాడు. ఈ టూర్ లో టీమిండియా ప్లేయర్లకు గాయాల బెడద కొనసాగుతూనే ఉంది. తొలి వన్డేకు ముందు వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ గాయపడి సిరీస్ మొత్తానికి దూరమైన సంగతి తెలిసిందే. అంతకముందు తెలుగు కుర్రాడు తిలక్ వర్మ గజ్జల్లో గాయం కారణంగా కివీస్ తో జరగబోయే తొలి మూడు టీ20లకు దూరమయ్యాడు.

# RCB పట్టిందల్లా బంగారమే.. టీమిండియా యంగ్ ప్లేయర్ మ్యాచ్ విన్నింగ్ స్పెల్







**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మరింత పటిష్టంగా మారనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ ఐపీఎల్ 2026 మెగా ఆక్షన్ లో కొనుగోలు చేసిన ఇండియన్ యంగ్ ప్లేయర్ ప్రస్తుతం జరుగుతున్న అండర్-19 వరల్డ్ కప్ లో అదరగొడుతున్నాడు. శనివారం (జనవరి 17) బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ లో విహాన్ అద్భుతమైన స్పెల్ తో మ్యాచ్ ను గెలిపించాడు. ఛేజింగ్‌లో బంగ్లా 17.2 ఓవర్లకు 90/2తో పటిష్ట స్థితిలో నిలిచింది. ఈ టైమ్‌లో వర్షం వచ్చి గ్రౌండ్ చిత్తడిగా మారడంతో ఆట ఆగింది. దాంతో బంగ్లా టార్గెట్‌ను 29 ఓవర్లలో 165 రన్స్ గా సవరించారు. ఆట తిరిగి మొదలయ్యాక ఇండియా బౌలర్లు అద్భుత పెర్ఫామెన్స్ చేశారు. ఫిఫ్టీ పూర్తి చేసుకొని జోరు మీదున్న అజిజుల్ హకీం (51)ను ఔట్ చేసిన ఖిలాన్ పటేల్ కీలక బ్రేక్ ఇచ్చాడు. ఇక్కడ నుంచి విహాన్ మల్హోత్రా షో సాగింది. మల్హోత్రా ధాటికి సిద్దిఖీ (15), జిబాన్ (7) రిజాన్ (15), సుమియున్ (2) పెవిలియన్ బాట పట్టడంతో బంగ్లా 28.3 ఓవర్లలో 146 రన్స్‌కు ఆలౌటై ఓడిపోయింది. మ్యాచ్ ను గెలిపించిన విహాన్‌కు ప్లేయర్ ఆఫ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఓవరాల్ గా ఈ మ్యాచ్ లో విహాన్ మల్హోత్రా 4 ఓవర్లలో 14 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ లో 19 ఏళ్ళ విహాన్ ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బేస్ ప్రైస్ రూ. 30 లక్షలకు దక్కించుకుంది. గత సీజన్ లో జరిగిన మెగా ఆక్షన్ లో ఆర్సీబీ కొన్న ఆటగాళ్లు అందరూ అద్భుతంగా రాణించారు. ఈ సారి కూడా 2026 సీజన్ కు ముందు ఆర్సీబీ ప్లేయర్స్ ఆకట్టుకుంటున్నారు.

**బంగ్లాపై ఇండియా థ్రిలింగ్ విక్టరీ:**

అండర్-19 వరల్డ్ కప్‌లో యంగ్ ఇండియా వరుసగా రెండో విజయం సొంతం చేసుకుంది. ఓటమి ఖాయం అనుకున్న దశలో స్పిన్నర్ విహాన్ మల్హోత్రా (4/14) చేసిన మ్యాజిక్‌తో శనివారం జరిగిన గ్రూప్‌బి మ్యాచ్‌లో 18 రన్స్ తేడాతో (డక్‌వర్త్ లూయిస్) బంగ్లాదేశ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. వర్షం అంతరాయం కలిగించడంతో 49 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇండియా 48.4 ఓవర్లలో 238 రన్స్‌కు ఆలౌటైంది. అభిజ్ఞాన్ కుందు (112 బాల్స్‌లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 80), యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ (67 బాల్స్‌లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 72) సత్తా చాటారు. బంగ్లాదేశ్ పేసర్ అల్ ఫహాద్ (5/38) ధాటికి కెప్టెన్ ఆయుష్ మాత్రే (6), వేదాంత్ (0), విహాన్ (7), హర్వాన్ష్ (2), అంబరీష్ (5) పెవిలియన్‌కు క్యూ కట్టినా.. వైభవ్, కుందు జట్టును ఆదుకున్నారు. అనంతరం ఛేజింగ్‌లో బంగ్లా 17.2 ఓవర్లకు 90/2తో పటిష్ట స్థితిలో నిలిచింది. ఈ టైమ్‌లో వర్షం వచ్చి గ్రౌండ్ చిత్తడిగా మారడంతో ఆట ఆగింది. దాంతో బంగ్లా టార్గెట్‌ను 29 ఓవర్లలో 165 రన్స్ గా సవరించారు. 165 పరుగుల టార్గెట్ లో బంగ్లాదేశ్ 146 పరుగులు ఆలౌటైంది.

# కోహ్లీ వీరోచిత సెంచరీ... అయినా ఓడిపోయిన టీమిండియా... కివీస్ దే సిరీస్

- మూడో వన్డేలో టీమిండియాపై న్యూజిలాండ్ ఘన విజయం
- 1-2 తేడాతో వన్డే సిరీస్‌ను కోల్పోయిన భారత్
- విరాట్ కోహ్లీ అద్భుత శతకం వృథా
- డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ సెంచరీలతో చెలరేగిన కివీస్
- రాణించిన యువ ఆటగాళ్లు నితీశ్ రెడ్డి, హర్షిత్ రానా







**హైదరాబాద్ పెన్ పవర్:** భారత పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ జట్టు వన్డే సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇండోర్ వేదికగా జరిగిన మూడో, చివరి వన్డేలో టీమిండియాపై 41 పరుగుల తేడాతో కివీస్ విజయం సాధించింది. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-1 తేడాతో చేజిక్కించుకుంది. విరాట్ కోహ్లీ అద్భుత శతకంతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు కివీస్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. డారిల్ మిచెల్ (137), గ్లెన్ ఫిలిప్స్ (106) అద్భుత శతకాలతో చెలరేగడంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 337 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా చెరో మూడు వికెట్లు పడగొట్టారు. అనంతరం 338 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. టాప్ ఆర్డర్ విఫలమైనా, విరాట్ కోహ్లీ (124) ఒంటరి పోరాటం చేశాడు. కాగా, కోహ్లీకి వన్డేల్లో ఇది 54వ సెంచరీ. అతనికి యువ ఆటగాళ్లు నితీశ్ కుమార్ రెడ్డి (53), హర్షిత్ రానా (52) అర్ధశతకాలతో అండగా నిలిచారు. అయినప్పటికీ, కీలక సమయంలో వికెట్లు కోల్పోవడంతో భారత్ 46 ఓవర్లలో 296 పరుగులకే ఆలౌట్ అయి ఓటమిపాలైంది.

కివీస్ బౌలర్లలో క్రిస్టియన్ క్లార్క్, జాకరీ ఫౌల్క్స్ చెరో మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.




# చీరకట్టులో సంయుక్త అందాలు.. ఆ సోయగానికి ఫిదా!

సంయుక్త మీనన్.. పవన్ కళ్యాణ్ హీరోగా రానా కీలక పాత్రలో పోషిస్తూ వచ్చిన భీమ్లా నాయక్ సినిమాలో రానాకి జోడిగా.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఇకపోతే పలు చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన ఈమె గత ఏడాది బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన అఖండ సీక్వెల్ అఖండ 2 సినిమాలో నటించి తన అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ఇక ఈ ఏడాది శర్వానంద్ హీరోగా వచ్చిన నారీ నారీ నడుమ మురారి సినిమాలో హీరోయిన్గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతి సందర్భంగా వచ్చిన ఈ సినిమా మంచి కామెడీ ఎంటర్టైన్మెంట్ మూవీ అని చెప్పవచ్చు.

ఇకపోతే ప్రస్తుతం సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన నేపథ్యంలో మరొకవైపు తన అందంతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా పట్టుచీర కట్టుకొని అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా భిన్నభిన్నమైన ఫోజులు ఇస్తూ ప్రేక్షకులను మెస్మరైజ్ చేసింది. సింపుల్ హెయిర్ స్టైల్ తో జడలో మల్లె పువ్వులు పెట్టుకొని చేతిలో తామర పువ్వు పట్టుకొని ఏదో ఆలోచిస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా పెద్ద జుంకాలతో తన అందాన్ని రెట్టింపు చేసుకున్న ఈమె మెడలో ఏమీ లేకపోయినా తన అందంతో అభిమానులను ఆకట్టుకుంది..మొత్తానికైతే సంయుక్త మీనన్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్గా మారుతున్నాయి. 2016లో పాప్ కార్న్ అనే మలయాళం చిత్రంతో హీరోయిన్గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తమిళ్, కన్నడ, తెలుగు సినిమాలలో నటిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది. భీమ్లా నాయక్ సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన బింబిసారా సినిమాతో మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. తర్వాత కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నేరుగా తెలుగులో చేసిన చిత్రం సార్. ఈ సినిమాలో టీచర్ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇక ఆ తర్వాత వచ్చిన విరూపాక్ష సినిమాలో మరోసారి తన నటనతో మంచి మార్కులు వేయించుకుందని చెప్పవచ్చు. హీరోయిన్గా ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. ఇందులో డెవిల్ పాత్రలో అందరిని భయపెట్టేసింది. అలా తన పర్ఫామెన్స్ తో మెప్పిస్తున్న ఈమె ఇప్పుడు నారి నారి నడుమ మురారి చిత్రంలో మరోసారి మెప్పించింది. ఇక ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు సినిమాలో నటిస్తోంది. ఇందులో మరో హీరోయిన్ నభా నటేష్ కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. ఇక తర్వాత మహారాగ్ని అనే హిందీ సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా రామ్ అనే మలయాళం చిత్రంలో నటిస్తున్న ఈమె.. బెంజ్ అనే తమిళ చిత్రంలో కూడా నటిస్తోంది. అంతేకాదు విజయ్ సేతుపతి, పూరీ జగన్నాథ్ కాంపినేషన్లో వస్తున్న స్లమ్ డాగ్ అనే సినిమాలో కూడా హీరోయిన్గా నటిస్తోంది.

# అనీల్ 10వ సినిమా కోసం 50 రోజులా!

డైరెక్టర్లలలో వేగంగా కథ రాసి సినిమా పూర్తి చేసే దర్శకుడు ఎవరు? అంటే మొన్నటి వరకూ అంతా డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ పేరు జపించేవారు. కానీ పూరి ఫెయిల్యూర్స్ లో ఉండటంతో పాటు, స్పీడ్ కూడా తగ్గించడంతో? ఇప్పుడా స్థానాన్ని కోల్పోయారు. ఆ స్థానంలో హిట్ మెషిన్ అనీల్ రావిపూడి ఆక్రమించాడు. అనీల్ ఇప్పటి వరకూ తొమ్మిది సినిమాలు డైరెక్ట్ చేసాడు. అవన్నీ బ్లాక్ బస్టర్లే. కమర్శియల్ గా మంచి వసూళ్లను సాధించాయి. ఈ సినిమాల షూటింగ్ అంతా కూడా వేగంగా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చాడు. దాదాపు అన్ని సినిమాలు నెలల వ్యవధిలోనే పూర్తి చేసి రిలీజ్ చేసాడు. ఈ సినిమాల స్టోరీలు సిద్ధం చేయడం కోసం అనీల్ తీసుకున్నది చాలా తక్కువ సమయమే. ఒకే ఒక్క సినిమా స్టోరీ సిద్ధం చేయడం కోసం మూడు నెలలు సమయం కేటాయించిగా, మిగతా ఎనిమిది సినిమాలకు నెలలోపే కేటాయించాడు. ఇటీవలే రిలీజ్ అయిన -మన శంకరవరప్రసాద్ గారు- కథకు అనీల్ తీసుకున్న సమయం కేవలం 25 రోజులే. వైజాగ్ పార్క్ హోటల్ లో సిట్టింగ్ వేసి 25 రోజుల్లోనే స్టోరీ సిద్ధం చేసి హైదరాబాద్ వచ్చాడు. ఇప్పుడాసినిమా వందల కోట్ల వసూళ్ల దిశగా దూసుకుపోతుంది. 25 రోజుల్లోనే ఇంత గొప్ప కథ రాసిన అనీల్ ఇంకా ఎక్కువ సమయం కేటాయిస్తే ఇంకా మంచి కథ రాస్తాడు కదా? అన్న సందేహం చాలా మందిలో ఉంది. కానీ అనీల్ అందుకు వ్యతిరేకం. తాను నమ్మిన ఫార్మెట్ ని మాత్రం ఎప్పటికీ వదలనంటున్నాడు. స్టోరీ విషయంలో రోజుల్లోనూ పూర్తి చేయాలన్నది అతడి ప్లాన్. ఈ నేపథ్యంలో అనీల్ 10వ సినిమా స్టోరీ అప్ డేట్ కూడా తెరపైకి వస్తోంది. ఈ సినిమా కోసం అనీల్ 50 రోజులు సమయం కేటాయించాలనుకుంటున్నాడుట. 45 నుంచి 50 రోజుల మధ్యలో పూర్తయ్యే అవకాశం ఉందంటున్నారు. అదే పార్క్ హోటల్ బీచ్ ముందు కూర్చుని స్టోరీ సిద్ధం చేయనున్నాడు. మరో రెండు వారాల తర్వాత అనీల్ నేరుగా వైజాగ్ చేరుకుంటాడని సన్నిహితుల నుంచి తెలిసింది. ఈసారి కూడా కథ పరంగా చాలా సింపుల్ గానే ఉంటుందని..హీరో ఇమేజ్ ఆధారంగా స్టోరీ సిద్ధం చేసే అవకాశాలున్నాయంటున్నారు. హీరో ఎవరు? అన్నది అనీల్ కూడా ఫిక్స్ అయ్యాడన్నది తాజా అప్ డేట్. అయితే ఆ హీరో పేరు మాత్రం రివీల్ చేయలేదు. స్టోరీ పూర్తయిన తర్వాత ఆ హీరోకి నేరేట్ చేసే వరకూ ఆ వివరాలు గోప్యంగా ఉంటాయంటున్నారు. ఈ కథలో కూడా హీరో ఇన్వాల్వ్ మెంట్ ఉండదని అనీల్ పూర్తి స్వేచ్ఛతో చేసే మరో ఎంటర్ టైనింగ్ స్క్రిప్ట్ గానే ఉంటుందని అంటున్నారు. దీనికి సంబంధించి మరింత సమాచారం ఫిబ్రవరిలో బయటకు వచ్చే అవకాశం ఉంది. అయితే అనీల్ హీరోగా ఇప్పటికే కింగ్ నాగార్జునను ఫిక్సైనట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com